





తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:06 సంచిక :39 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 17 - అక్టోంబర్ - 2025


## ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే: నారా లోకేశ్



- కర్నూలులో 'సూపర్ జీఎస్టీ' సభలో ప్రధాని మోదీపై మంత్రి లోకేశ్ ప్రశంసలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది డబుల్ ఇంజిన్ కాదు, బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని వ్యాఖ్య
- నరేంద్ర మోదీ పేరుకు విజయం అన్నదే అర్థమని కితాబు
- ప్రధాని సహకారంతోనే విశాఖ ఉక్కు, రైల్వే జోన్ సాధ్యమయ్యాయని వెల్లడి
- సభకు హాజరైన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వాల కలయిక డబుల్ ఇంజిన్ సర్కార్ కాదని, ఇది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అభివర్ణించారు. వీరిద్దరి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అత్యంత వేగంగా ముందుకు దూసుకెళుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో పోటీకి ఇద్దరు కంటే ఎక్కువ సంతానమున్నవారు అనర్హులన్న నిబంధనను ఎత్తివేసింది...

### క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయం



హైదరాబాద్, అక్టోబరు 16 : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో పోటీకి ఇద్దరు కంటే ఎక్కువ సంతానమున్నవారు అనర్హులన్న నిబంధనను ఎత్తివేసింది. గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరిగింది. గురువారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో ప్రారంభమైన సమావేశం.. నాలుగు గంటలకుపైగా కొనసాగింది. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి రెవెన్యూ, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాబినెట్ వివరాలను విలేకరులకు వెల్లడించారు. "ప్రస్తుతం ఇద్దరికి మించి పిల్లలున్నవారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధన ఉంది. దీనిని మంత్రి వాకిటి శ్రీహరి మంత్రివర్గ భేటీలో ప్రస్తావించారు. ఈ అంశంపై మంత్రివర్గం పునరాలోచన చేసింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ఠ పిల్లల నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పైగా పలు వర్గాల నుంచి సీఎం, మంత్రులకు విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో, ఈ నిబంధనను ఎత్తివేయాలని క్యాబినెట్ నిర్ణయించింది" అని వివరించారు.

80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

రాష్ట్రంలో ఈ వానాకాలపు సీజన్‌కు సంబంధించి 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. రైతును రాజును చేయాలన్న ఉద్దేశంతో, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని నిర్ణయించామన్నారు. "ఈ వానాకాలంలో మొత్తం 1.48 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. దేశంలోనే ఇది రికార్డు స్థాయి ఉత్పత్తి. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌర సరఫరాల విభాగం అంచనా వేసింది. ఇందులో 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. మరో 15 లక్షల మెట్రిక్ టన్నులను కూడా సేకరించాలంటూ కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది" అని వివరించారు. ఇక, ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని,

2లో

## మోదీకి ట్రంప్ అంటే భయం.. అందుకే రష్యా ఆయిల్‌పై మౌనం: రాహుల్ గాంధీ



- రష్యా నుంచి చమురు కొనబోమని మోదీ హామీ ఇచ్చారన్న ట్రంప్
- మోదీకి ట్రంప్ భయం పట్టుకుందంటూ రాహుల్ ఎద్దేవా
- సెప్టెంబర్‌లోనూ రష్యా నుంచే భారత్ అధికంగా చమురు దిగుమతి
- ట్రంప్ ప్రకటనపై ఇంకా స్పందించని కేంద్ర ప్రభుత్వం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీకి ట్రంప్ అంటే భయం పట్టుకుందని ఆయన ఎద్దేవా చేశారు. రష్యా నుంచి భారత్ చమురు

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్‌కు షాక్: '50% లోపే ఎన్నికలకు వెళ్లండి'

- స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత
- 50 శాతం పరిమితి దాటవద్దని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం
- పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లవచ్చని ప్రభుత్వానికి సూచన
- హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున జోక్యం చేసుకోలేమని వెల్లడి



2లో

: తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్?పీ) దాఖలు చేసింది. అయితే పిటిషన్?ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

## 'నా ఆలోచనలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్



- పిన్నింటి విజయ్ కుమార్ రాసిన పుస్తకం 'నా ఆలోచనలు'
- కేసీఆర్ నాయకత్వం, తెలంగాణ ఉద్యమంపై రాసిన వ్యాసాల సంకలనం ఈ పుస్తకం
- చదవడం తగ్గుతున్న రోజుల్లో యువ రచయితలను ప్రోత్సహించాలని కేటీఆర్ పిలుపు

## నన్నూరు సభ వేదికగా... వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని మోదీ

- కర్నూలు జిల్లాలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- మొత్తం రూ.13,340 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- రూ.9,449 కోట్లతో కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన
- ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్లకు గ్రీన్ సిగ్నల్
- పలు రహదారి, రైల్వే, గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టులు ప్రారంభం
- పూర్తయిన పనులను జాతికి అంకితం చేసిన ప్రధాని




వివరాలు 2లో..

ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు భారీ ఊతం లభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రంలో ఏకంగా రూ.13,340 కోట్ల విలువైన పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కర్నూలు జిల్లా నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' సభ వేదికగా ఆయన ఈ అభివృద్ధి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ

## రష్యా చమురుకు చైనా కరెన్సీలో భారత్ చెల్లింపులు: రష్యా ఉప ప్రధాని



- అది స్వల్పమేనని అలెగ్జాండర్ నోవాక్ వెల్లడి
- చాలా లావాదేవీలు రూబుల్‌లో జరుగుతున్నాయన్న అలెగ్జాండర్
- భారత్ చమురు కొనుగోలు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేసిన అలెగ్జాండర్

## తెలంగాణ అడవుల్లో సినిమా షూటింగ్‌లు.. 24 గంటల్లోనే అనుమతులు



- తెలంగాణలో సినిమా షూటింగ్‌లకు అటవీ ప్రాంతాల్లో అనుమతి
- సుమారు 70 లొకేషన్లను గుర్తించిన అటవీ శాఖ అధికారులు
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు.. కేవలం 24 గంటల్లోనే పర్మిషన్లు
- 'ఫిల్మ్స్ ఇన్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక సింగిల్ విండో వెబ్‌సైట్
- రోజుకు రూ.50 వేల ఫీజుతో చిత్రీకరణకు అవకాశం
- సినీ, పర్యాటక రంగాలకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యం

## నెస్లేలో భారీగా ఉద్యోగాల కోత... 16,000 మంది ఇంటికి!




- ప్రపంచవ్యాప్తంగా 16,000 ఉద్యోగాలకు కోత పెట్టనున్న నెస్లే
- రాబోయే రెండేళ్లలో ఉద్యోగుల తొలగింపు పూర్తి
- కఠినమైనా ఇది అవసరమైన నిర్ణయమన్న కొత్త సీఈఓ
- ప్రకటనతో 8 శాతానికి పైగా ఎగిసిన కంపెనీ షేర్ల ధర
- ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగాల కోత అన్న సంస్థ

## గూగుల్ ఏపీకి వెళ్లడానికి కారణాలు ఇవే!: కర్ణాటక ఐటీ మంత్రి



- గూగుల్ ఏపీకి వెళ్లడంపై కర్ణాటక ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే కీలక వ్యాఖ్యలు
- ఏపీ ప్రభుత్వం రూ.22,000 కోట్ల ప్రోత్సాహకాలు ఇచ్చిందని వెల్లడి
- జీఎస్టీలో 100% రీయింబర్స్‌మెంట్, భూమి, నీటిపై భారీ డిస్కౌంట్లు
- తాము ఇలాంటి రాయితీలిస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారంటారని వ్యాఖ్య
- బెంగళూరు జనాభా పెరుగుదలపై ఏపీ వలసదారులను ఉద్దేశించి పరోక్ష విమర్శలు

# చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం..

# ఏపీకి అండగా ఉంటాం

- కర్నూలు జిల్లా నన్నూరులో ప్రధాని మోదీ భారీ బహిరంగ సభ
- రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్ శ్రీకారం
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీలో శరవేగంగా అభివృద్ధి అని వెల్లడి
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని కొనియాడిన ప్రధాని
- వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ఏపీ కీలక భాగస్వామి అని ప్రశంస
- రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హామీ




2లో

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయడంతో అభివృద్ధి పరుగులు పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూపంలో రాష్ట్రానికి శక్తిమంతమైన నాయకత్వం లభించిందని, ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో గత 16 నెలలుగా ఏపీ అపూర్వ ప్రగతి సాధిస్తోందని ప్రశంసించారు. గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో

మిగతా.. 2లో

## ప్రతి భారతీయుడి బాగు కోసం శ్రీశైలంలో ప్రార్థించాను: ప్రధాని మోదీ



2లో

- శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ప్రధాని మోదీ
- దేశ ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేసినట్టు వెల్లడి
- ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన ప్రధాని
- మల్లన్నను దర్శించుకున్న నాలుగో ప్రధానిగా నరేంద్ర మోదీ
- రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో,

మిగతా.. 2లో

## రష్యా చమురుకు చైనా కరెన్సీలో భారత్ చెల్లింపులు: రష్యా ఉప ప్రధాని

రష్యా చమురుకు సంబంధించిన కొన్ని చెల్లింపులను భారత్ చైనా కరెన్సీ యువాన్‌లో జరిపిందని రష్యా ఉప ప్రధాన మంత్రి అలెగ్జాండర్ నోవాక్ పేర్కొన్నారు. అయితే, అధిక లావాదేవీలు రూబుల్స్‌లోనే జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. యువాన్ రూపంలో చెల్లించిన మొత్తం స్వల్పమని ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. భారతదేశం తమ దేశం నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ, భారత్‌పై తమకు నమ్మకం ఉందని, రష్యా నుంచి చమురు కొనుగోలు కొనసాగుతుందని అలెగ్జాండర్ అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాల్లో భారత్ రెండవ అతిపెద్ద దేశం. ఉక్రెయిన్‌పై రష్యా చర్యలు ప్రారంభించిన తర్వాతే ఈ చమురు కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయి. దీని కారణంగా రష్యాపై అమెరికా సహా పలు దేశాలు ఆంక్షలు విధించాయి. అప్పటి నుంచి వ్యాపార లావాదేవీల కోసం ప్రత్యామ్నాయ కరెన్సీలైన యువాన్, యూఏఈ దిర్హామ్ వినియోగం పెరిగింది. సెప్టెంబర్ నెలలో రష్యా నుంచి చమురు కోసం భారత్ 2.5 బిలియన్ యూరోలు వెచ్చించింది. ఇది అంతకు ముందు నెలతో పోలిస్తే 14 శాతం తక్కువ.

## తెలంగాణ అడవుల్లో సినిమా షూటింగ్‌లు.. 24 గంటల్లోనే అనుమతులు

తెలంగాణలో సినీ పరిశ్రమకు, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాల్లో సినిమా షూటింగ్‌లకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకోసం సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెడుతూ, దరఖాస్తు చేసుకున్న కేవలం 24 గంటల్లోనే అనుమతులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయం సినీ నిర్మాతలకు సమయం, ఖర్చు రెండింటినీ ఆదా చేయనుంది.

'ఫిలిమ్స్ ఇన్ తెలంగాణ' పేరిట ప్రత్యేక వెబ్‌సైట్

ఈ నూతన విధానంలో భాగంగా 'ఫిలిమ్స్ ఇన్ తెలంగాణ' పేరుతో ప్రభుత్వం ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. షూటింగ్‌లకు అవసరమైన అన్ని అనుమతులను ఈ పోర్టల్ ద్వారానే పొందవచ్చు. అటవీ ప్రాంతాల్లో చిత్రీకరణ కోసం దరఖాస్తు చేసుకుంటే కేవలం 24 గంటల్లోనే అనుమతి లభిస్తుంది. ఒకవేళ ఏవైనా సాంకేతిక కారణాలతో ఆలస్యమైనా, ముందుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం షూటింగ్ జరుపుకోవడానికి వెసులుబాటు కల్పించడం విశేషం.

సుమారు 70 లొకేషన్ల గుర్తింపు

అటవీ శాఖ అధికారులు సినీ పరిశ్రమ వర్గాలతో చర్చించి, షూటింగ్‌లకు అనువుగా ఉండే సుమారు 70 ప్రాంతాలను గుర్తించారు. వీటిలో వికారాబాద్, అమ్రాబాద్, నర్సాపూర్, వరంగల్, ఆదిలాబాద్‌లోని దట్టమైన అడవులతో పాటు హైదరాబాద్ శివార్లలోని 52 అర్బన్ ఫారెస్ట్ పార్కులు కూడా ఉన్నాయి. నారపల్లి నందనవనంలోని జింకల పార్కు, చిలుకూరు ఫారెస్ట్ ట్రెక్, కండ్లకోయ ఆక్సిజన్ పార్కు వంటివి ఈ జాబితాలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ లొకేషన్లలో చిత్రీకరణకు రోజుకు రూ.50 వేల రుసుమును ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు (ఎఫ్‌డీసీ) ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. గతంలో 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి భారీ చిత్రంలోని కొన్ని కీలక సన్నివేశాలను వికారాబాద్ అడవుల్లో చిత్రీకరించారు. ఇప్పుడు హైదరాబాద్‌కు 60 నుంచి 100 కిలోమీటర్ల పరిధిలోనే అనేక సుందరమైన లొకేషన్లు అందుబాటులోకి రావడంతో చిత్ర పరిశ్రమకు ఇది ఎంతో ప్రయోజనకరంగా మారింది. ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి చార్మినార్ సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్‌ను నోడల్ ఆఫీసర్‌గా ప్రభుత్వం నియమించింది.

## నెస్లేలో భారీగా ఉద్యోగాల కోత... 16,000 మంది ఇంటికి!

ప్రముఖ అంతర్జాతీయ ఆహార ఉత్పత్తుల దిగ్గజం నెస్లే సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థలో పనిచేస్తున్న 16,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు గురువారం ప్రకటించింది. ఈ వార్త ఉద్యోగులను ఆందోళనకు గురిచేసినప్పటికీ, స్టాక్ మార్కెట్లో మాత్రం కంపెనీ షేర్ల ధర 8 శాతానికి పైగా పెరగడం గమనార్హం. ఈ ఏడాది సెప్టెంబర్‌లో నెస్లే చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు చేపట్టిన ఫిలిప్ నవ్రతిల్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రపంచం వేగంగా మారుతోంది. దానికి అనుగుణంగా నెస్లే కూడా వేగంగా మారాల్సిన అవసరం ఉంది. సిబ్బందిని తగ్గించడం కఠినమైన నిర్ణయమే అయినా, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది తప్పనిసరి" అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రెండేళ్లలో ఈ తొలగింపుల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. ఉద్యోగాల కోతలో భాగంగా 12,000 వైట్ కాలర్ ఉద్యోగాలను, మరో 4,000 ప్రొడక్షన్, సప్లై చైన్ విభాగాల్లోని ఉద్యోగాలను తగ్గించనున్నారు. ఈ నిర్ణయం ద్వారా కంపెనీకి ఒక బిలియన్ స్విస్ ఫ్రాంకుల వరకు ఆదా అవుతుందని అంచనా వేస్తున్నారు. అంతేగాక 2027 చివరి నాటికి తమ పొదుపు లక్ష్యాన్ని 2.5 బిలియన్ల నుంచి 3 బిలియన్ స్విస్ ఫ్రాంకులకు పెంచుకుంటున్నట్లు నెస్లే వెల్లడించింది. గత తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను పరిశీలిస్తే, నెస్లే అమ్మకాలు 1.9 శాతం తగ్గి 65.9 బిలియన్ స్విస్ ఫ్రాంకులకు చేరాయి. ఇటీవలి కాలంలో కంపెనీలో అంతర్గత సమస్యలు, ఫ్రాన్స్‌లో బాటిల్ వాటర్ వివాదం వంటివి నెస్లే ప్రతిష్ఠను దెబ్బతీశాయి. ఈ నేపథ్యంలో, కొత్త సీఈఓ తీసుకుంటున్న దూకుడు నిర్ణయాలు కంపెనీ వృద్ధిని తిరిగి గాడిన పెడతాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అందుకే ఉద్యోగాల కోత ప్రకటనను పెట్టుబడిదారులు సానుకూలంగా స్వాగతించారు.

## ప్రతి భారతీయుడి బాగు కోసం శ్రీశైలంలో ప్రార్థించాను: ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

మంచి ఆరోగ్యంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రధాని వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం యొక్క విశిష్టతను, చారిత్రక ప్రాముఖ్యతను అర్చకులు ప్రధానికి వివరించారు. అనంతరం ప్రధాని తన పర్యటనకు సంబంధించిన ఫోటోలను 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. ఈ పర్యటనతో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నాలుగో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు ఈ ఆలయాన్ని సందర్శించారు. ప్రధానిగా మోదీ శ్రీశైలానికి రావడం ఇదే తొలిసారి. ఆలయ దర్శనం తర్వాత ప్రధాని మోదీ శ్రీశైలంలో ఉన్న శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. 1677లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ క్షేత్రాన్ని సందర్శించిన దానికి గుర్తుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి ధ్యాన మందిరాన్ని, శివాజీ విగ్రహాన్ని ప్రధాని పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులు దాని ప్రాముఖ్యతను మోదీకి వివరించారు.

## గూగుల్ ఏపీకి వెళ్లడానికి కారణాలు ఇవే!: కర్ణాటక ఐటీ మంత్రి

టెక్ దిగ్గజం గూగుల్ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గు చూపడం వెనుక ఉన్న అసలు కారణాలు ఇవేనంటూ కర్ణాటక ఐటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రభుత్వం గూగుల్‌కు భారీ ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తోందని, అందుకే ఆ సంస్థ ఏపీ వైపు చూస్తోందని అన్నారు. ప్రియాంక్ ఖర్గే మాట్లాడుతూ, "గూగుల్ ఏపీకి వెళ్లడానికి చాలా కారణాలు ఉన్నాయి. అక్కడి ప్రభుత్వం ఆ సంస్థకు ఏకంగా రూ.22,000 కోట్ల విలువైన ప్రోత్సాహకాలను ఇచ్చింది" అని తెలిపారు. కేవలం నగదు ప్రోత్సాహకాలే కాకుండా అనేక రాయితీలను కూడా ఏపీ ప్రభుత్వం అందిస్తోందని ఆయన వివరించారు. రాష్ట్ర జీఎస్టీలో 100 శాతం రీయింబర్స్‌మెంట్, కంపెనీకి కేటాయించిన భూమిపై 25 శాతం డిస్కౌంట్, నీటి టారిఫ్‌లో కూడా 25 శాతం రాయితీ కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వీటికి అదనంగా, విద్యుత్ ట్రాన్స్‌మిషన్‌ను 100 శాతం ఉచితంగా అందిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. ఈ విషయాలన్నీ బయటకు రావని, కేవలం 'గూగుల్ వచ్చింది' అని మాత్రమే పత్రికల్లో వార్తలు రాస్తారని ఆయన అన్నారు. "అదే మేము కర్ణాటకలో ఇన్ని రాయితీలు ఇస్తే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారని విమర్శిస్తారు కదా?" అని ఆయన ప్రశ్నించారు. అనంతరం బెంగళూరు జనాభా పెరుగుదల అంశాన్ని ప్రస్తావిస్తూ, "బెంగళూరులో జనావాసం ఎక్కువ అవుతోందని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చి ఇక్కడ ఉద్యోగాలు చేస్తే జనావాసం ఎక్కువ అవుతుంది కదా?" అంటూ ఎత్తిపొడిచారు.

## 'నా ఆలోచనలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువ రచయితలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్వీ నాయకుడు పిన్నింటి విజయ్ కుమార్ రాసిన వ్యాసాల సంకలనం 'నా ఆలోచనలు' పుస్తకాన్ని ఆయన తెలంగాణ భవన్‌లో ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పుస్తక పఠనం అలవాటు తగ్గిపోతున్న ప్రస్తుత కాలంలో విజయ్ కుమార్ వంటి యువకులు పుస్తకాలు రాయడం అభినందనీయమన్నారు. తెలంగాణ ఉద్యమం, ప్రాంతీయ, జాతీయ అంశాలపై విజయ్ కుమార్‌కు మంచి అవగాహన ఉందని, ఆయన వ్యాసాల్లో అది స్పష్టంగా కనిపిస్తుందని ప్రశంసించారు. గొప్ప సామాజిక స్పృహతో, కేసీఆర్ నాయకత్వంపై ఉన్న నమ్మకంతో రాసిన ఈ వ్యాసాల సంకలనాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం రచయిత విజయ్ కుమార్‌ను కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలు రచయితకు శు భాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌తో పాటు శేరి సుభాష్‌రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, కేయూ బీఆర్ఎస్వీ ఇంచార్జి జెట్టి రాజేందర్ తదితరులు పాల్గొని విజయ్ కుమార్‌ను అభినందించారు.

# చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం.. ఏపీకి అండగా ఉంటాం

మొదటి పేజి తరువాయి

ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.

రూ.13,429 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన, చేపట్టనున్న రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, రక్షణ రంగాలకు చెందిన ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో కనెక్టివిటీని బలోపేతం చేస్తాయని, పరిశ్రమలకు ఊతమిచ్చి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆయన వివరించారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల వల్ల కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

చంద్రబాబు, పవన్‌లపై ప్రశంసల వర్షం

రాష్ట్ర నాయకత్వంపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. "ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. వారికి కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం కూడా ఉంది. వీరి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతోంది" అని అన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగులో "సోదర సోదరీమణులకు నమస్కారం" అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ, అహోబిళం, మహానంది, మంత్రాలయం స్వాముల ఆశీస్సులు కోరుకుంటున్నట్లు



తెలిపారు. తన జన్మస్థలమైన గుజరాత్‌లోని సోమనాథుడిని, కాశీ విశ్వనాథుడిని, శ్రీశైలం మల్లికార్జున స్వామిని స్మరించుకున్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ప్రగతి పరుగులు

ఢిల్లీ, అమరావతి కలిసి పనిచేస్తుండటంతో అభివృద్ధి వేగంగా సాగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "గత 16 నెలల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ కారణంగా ఏపీ అనూహ్య ప్రగతి సాధిస్తోంది. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా మారాలన్న లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ తన వంతు కీలక సహకారం అందిస్తోంది. 21వ శతాబ్దం 140 కోట్ల భారతీయులది" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలే ప్రాధాన్యంగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని, అభివృద్ధే తమ విధానమని స్పష్టం చేశారు.

రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యమని ప్రధాని నొక్కిచెప్పారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు ప్రాజెక్టులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఓర్వకల్లు, కొప్పర్తిలలో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక కారిడార్లు రాయలసీమ రూపురేఖలను మారుస్తాయని, ఇక్కడ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన వివరించారు.

పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీ

ఆంధ్రప్రదేశ్, భారతదేశ అభివృద్ధిని ప్రపంచమంతా గమనిస్తోందని ప్రధాని అన్నారు. గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిందని గుర్తుచేశారు. "అమెరికా వెలుపల తమ అతిపెద్ద పెట్టుబడిని ఏపీలో పెడుతున్నట్లు గూగుల్ సీఈఓ స్వయంగా చెప్పారు. విశాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్, డేటా సెంటర్, సబ్-సీ కేబుల్ వంటి భారీ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఈ సబ్-సీ కేబుల్ వ్యవస్థకు విశాఖ గేట్‌వేగా మారనుంది" అని మోదీ తెలిపారు.

ఇంధన రంగంలో ఏపీ కీలక పాత్ర

దేశ ఇంధన భద్రతలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని కొనియాడారు. గతంలో దేశంలో విద్యుత్ సంక్షోభాలు ఉండేవని, ఇప్పుడు తమ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తోందని అన్నారు. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1400 యూనిట్లకు పెరిగిందని, ప్రతి ఇంటికి, పరిశ్రమకు సరిపడా విద్యుత్ అందుబాటులో ఉందని చెప్పారు. చిత్తూరు ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్ రోజుకు 20 వేల సిలిండర్లు నింపే సామర్థ్యంతో పనిచేస్తోందని, సహజవాయువు పైప్‌లైన్‌తో 15 లక్షల ఇళ్లకు గ్యాస్ సరఫరా అవుతుందని వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

మొదటి పేజి తరువాయి

వ్యవసాయ, రెవెన్యూ, పౌర సరఫరాలు, రవాణా శాఖల సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతోపాటు సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ కూడా రైతుల ఖాతాల్లో వెంట వెంటనే జమ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ, సమన్వయానికి ఒక్కో అధికారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని మంత్రివర్గం ఆదేశించిందని చెప్పారు.

మెట్రో రైలుపై అధికారుల కమిటీ

హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వివరించారు. మెట్రో పార్ట్-2ఏ, పార్ట్-2బీ విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను.. పీపీపీ మోడల్‌లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయమై చర్చించామని, దీని




సాధ్యాసాధ్యాలపై లోతుగా అధ్యయనం చేసేందుకు ఉన్నత అధికారుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. సీఎస్ చైర్మన్‌గా ఏర్పాటు చేసే ఈ కమిటీలో ఆర్థిక, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శులు, న్యాయ శాఖ కార్యదర్శి, మెట్రో ఎండీ, పట్టణ రవాణా ప్రభుత్వ సలహాదారు సభ్యులుగా ఉంటారన్నారు. అధికారుల కమిటీ తన రిపోర్టును ఆర్థిక వనరుల సమీకరణ క్యాబినెట్ సబ్ కమిటీకి అందిస్తుందని, కమిటీ సిఫారసుల ఆధారంగా మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించిందని చెప్పారు.

మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు ఇవే!

హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లలో 3 వ్యవసాయ కాలేజీలు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబరు 9 నాటికి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబరు 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయం. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులోని ఏన్కూర్ మార్కెట్ యార్డ్‌కు పది ఎకరాల భూమిని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం. నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయానికి మరో 7 ఎకరాల భూమి కేటాయింపు. నల్సార్ యూనివర్సిటీ అడ్మిషన్లలో ఇప్పుడు తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతానికి పెంచాలని తీర్మానం. రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో రూ.10,547 కోట్లతో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణ టెండర్లకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీయ రహదారులు, జిల్లా, మండల కేంద్రాలు, పర్యాటక ప్రాంతాలు,

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్‌కు షాక్: '50% లోపే ఎన్నికలకు వెళ్లండి'

మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం ఈ అంశం హైకోర్టులో పెండింగ్?లో ఉన్నందునా విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో నంబర్ 9 పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్?పీ దాఖలు చేసింది. ఈపిటిషన్ పై ఇవాళ విచారణ జరిపిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం ఈ పిటిషన్ ను కొట్టేసింది. కావాలనుకుంటే ప్రభుత్వం పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళ్లవచ్చని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని హైకోర్టుకు సూచించింది. మెరిట్స్ ప్రకారం విచారణ కొనసాగించాలని పేర్కొంది.

హైకోర్టు నిర్ణయంలో సహేతుక కారణాలు లేవు

ప్రభుత్వం తరపున న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపిస్తూ.. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై పార్టీలన్నీ ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయన్నారు. తెలంగాణ బీసీ బిల్లులకు రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. రిజర్వేషన్లు నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, శాస్త్రీయంగా కుల సర్వే నిర్వహించామన్నారు.డేటా బేస్ ఆధారంగా రిజర్వేషన్?లు నిర్ణయించుకోవచ్చని ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని దేశంలో ఎక్కడా లేనివిధంగా పకడ్బందీగా సర్వే నిర్వహించామని కోర్టుకు తెలిపారు. గవర్నర్ బిల్లు



పెండింగ్?లో పెట్టడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని ఏకాభిప్రాయంతో ఆమోదించిన బిల్లును గవర్నర్ పెండింగ్?లో పెట్టారని కోర్టుకు వివరించారు. బిల్లును ఛాలెంజ్ చేయకుండా బిల్లు ద్వారా విడుదల చేసిన జీవోను సవాల్ చేశారని రిజర్వేషన్లను పెంచుకునే సౌలభ్యం ఇందిరా సహానీ జడ్జిమెంట్?లో 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు విధించిన ట్రిపుల్ టెస్ట్ కండిషన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందన్నారు. డెడికేటెడ్ కమిషన్ ద్వారా సర్వే జరిపి, అన్ని వర్గాలతో విస్తృత సంప్రదింపులు జరిపి ఎంపరికల్ డేటా సేకరించిందని, కమిషన్ సిఫారసు ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించామన్నారు. బీసీ జనాభా డేటా ఆధారంగానే బీసీల రిజర్వేషన్లు పెంచినట్టు కోర్టుకు వివరించారు. దీనిపైన స్టే ఎలా విధిస్తారు? హైకోర్టు మధ్యంతర తీర్పులో ఎలాంటి సహేతుక కారణాలు లేవన్నారు. ఎంపరికల్ డేటా ద్వారా ట్రిపుల్ టెస్ట్ నిర్వహించి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని గౌలి కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందన్నారు.

తెలంగాణలో అలాంటి ఏరియాలు లేవు:

ప్రతివాది మాధవరెడ్డి తరపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండకూడదని సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో స్పష్టం చేసిందని షెడ్యూల్డ్ ఏరియా, గిరిజన ప్రాంతాలలో మాత్రమే 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుమతి ఉందని వాదించారు. జనరల్ ఏరియాలలో రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచడానికి వీలులేదని తెలంగాణలో అలాంటి షెడ్యూల్ ఏరియాలు లేవన్నారు. కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు ఇదే తీర్పు వెల్లడించిందని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్?లో కూడా సుప్రీంకోర్టు రిజర్వేషన్ల పెంపును తిరస్కరించిందన్నారు.

హైకోర్టు వైపు అందరి చూపు:

బీసీ రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో ఉన్న ఒక ఆప్షన్ పూర్తయింది. సర్వోన్నత న్యాయస్థానం కూడా హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచించడంతో ఇప్పుడు అందరి చూపు హైకోర్టువైపు మళ్లింది. ఈ అంశంలో ఇప్పటికే విచారణ జరుపుతున్న హైకోర్టు తదుపరి విచారణ ఆరు వారాలకు వాయిదా వేస్తూ గతంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అయితే సుప్రీంకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయబోతోంది? హైకోర్టులో ఎలాంటి వాదనలు వినిపించబోతోంది అనేది ఉత్కంఠగా మారింది.

## నన్నూరు సభ వేదికగా... వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

రూ.9,449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయగా, మరో రూ.1,704 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన రూ.2,276 కోట్ల విలువైన పనులను ఆయన జాతికి అంకితం చేశారు.

రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట


కొత్తగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులలో రాయలసీమ అభివృద్ధికి కీలకమైన ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్‌లు ఉన్నాయి. వీటి నిర్మాణానికి రూ.4,920 కోట్లు కేటాయించారు. కర్నూలులో విద్యుత్ మౌలిక వసతుల బలోపేతానికి రూ.2,880 కోట్లతో ఏర్పాటు చేయనున్న విద్యుత్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థకు కూడా ప్రధాని పునాదిరాయి వేశారు. వీటితో పాటు, రూ.960 కోట్లతో సబ్బవరం-షీలానగర్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి, రూ.493 కోట్లతో కొత్తవలస-విజయనగరం మధ్య నాలుగో రైల్వే లైన్‌కు, రూ.184 కోట్లతో పెందుర్తి-సింహాచలం నార్త్ మధ్య రైల్వే ఫ్లైఓవర్ లైన్‌కు శంకుస్థాపన చేశారు.

ప్రారంభమైన, జాతికి అంకితమైన ప్రాజెక్టులు

ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా పలు పూర్తయిన ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. రూ.286 కోట్లతో నిర్మించిన కడప-నెల్లూరు-చునియంపల్లి రహదారులను, రూ.593 కోట్లతో పూర్తి చేసిన పీలేరు-కాలూరు సెక్షన్ నాలుగు లేన్ల రహదారిని ప్రారంభించారు. అంతేకాకుండా, రూ.546 కోట్ల విలువైన కొత్తవలస-కోరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను, రూ.1,730 కోట్లతో నిర్మించిన శ్రీకాకుళం-అంగుల్ సహజవాయువు పైప్‌లైన్‌ను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక, రవాణా రంగాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అధికారులు తెలిపారు.

## ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే: నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి




గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. "నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే" అని అన్నారు. భారతదేశాన్ని ప్రధాని మోదీ తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతున్నారని లోకేశ్ కొనియాడారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా మోదీ 25 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్నారని గుర్తుచేశారు. మొదటి ఏడాది నుంచి ఇప్పటివరకు అదే స్ఫూర్తితో పనిచేస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. "నమో అంటే దేశ ప్రజల నమ్మకం. ప్రజలకు ఆయనపై ఉన్న నమ్మకమే ఆయన బలం" అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ అందించిన సహకారం వల్లే విశాఖపట్నం ఉక్కు పరిశ్రమను కాపాడుకోగలిగామని, విశాఖ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేసుకోగలిగామని లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ ప్రయోజనాలు, పెట్టుబడులు, పొదుపు పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారు.

## మోదీకి ట్రంప్ అంటే భయం.. అందుకే రష్యా ఆయిల్‌పై మౌనం: రాహుల్ గాంధీ

మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వం ఇంకా స్పందించక ముందే రాహుల్ ఈ విమర్శలు చేయడం గమనార్హం. ప్రధాని నరేంద్ర మోదీని 'గొప్ప వ్యక్తి' అని, భారత్‌ను 'అద్భుతమైన దేశం' అని పొగిడిన ట్రంప్, అదే సమయంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయబోమని మోదీ తనకు హామీ ఇచ్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఈ ప్రక్రియ వెంటనే పూర్తికాదు. కానీ త్వరలోనే ముగుస్తుంది. వారు తక్కువ సమయంలోనే రష్యా నుంచి చమురు కొనడం ఆపేస్తారు" అని ట్రంప్ విలేకరులతో అన్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఘాటుగా స్పందించారు. "ప్రధాని మోదీకి ట్రంప్ అంటే భయం" అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. "రష్యా నుంచి ఆయిల్ కొనబోమని చెప్పే నిర్ణయాన్ని, ఆ ప్రకటనను కూడా ట్రంప్‌కే వదిలేశారు. ఎన్నిసార్లు అవమానించినా అభినందన సందేశాలు పంపుతూనే ఉన్నారు. ఆర్థిక మంత్రి అమెరికా పర్యటనను కూడా రద్దు చేశారు" అని రాహుల్ ఆరోపించారు. గత సెప్టెంబర్ నెలలో కూడా భారత్ తన మొత్తం ముడిచమురు దిగుమతుల్లో 34 శాతం రష్యా నుంచే కొనుగోలు చేసింది. భారత్ ఇప్పటికీ రష్యాకు అతిపెద్ద చమురు కొనుగోలుదారుగా కొనసాగుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు అమెరికా నుంచి సరైన ధరకు లభిస్తే సుమారు 12-13 బిలియన్ డాలర్ల విలువైన ముడిచమురు, సహజ వాయువును దిగుమతి చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. ప్రస్తుతం వాషింగ్టన్‌లో ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఈ పరిణామాలు రాజకీయంగా ఆసక్తిని రేపుతున్నాయి.

## గుజరాత్‌లో కీలక పరిణామం... ముఖ్యమంత్రి మినహా మంత్రులంతా రాజీనామా!



గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పరిణామం చోటు చేసు కుంది. ముఖ్య మంత్రి భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన మంత్రు లందరూ తమ పదవులకు రాజీనామా చేశారు. మంత్రివర్గ పునర్వ్య వస్థీక రణకు మార్గం సుగమం చేసేం దుకు ఈ నిర్ణయం తీసు కున్నారు. శుక్రవారం మధ్యా హ్నం 12:39 గంటలకు నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. "ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తన మంత్రివర్గాన్ని శుక్రవారం మధ్యాహ్నం విస్తరించనున్నారు" అని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.దమంత్రివర్గంలో దాదాపు 10 మంది కొత్త వారికి అవకాశం లభించవచ్చని బీజేపీకి చెందిన ఒక సీనియర్ నాయకుడు తెలిపారు. అంతేకాకుండా, ప్రస్తుత ఉన్న మంత్రుల్లో దాదాపు సగం మందిని మార్చే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం గుజరాత్ మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో సహా మొత్తం 17 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది క్యాబినెట్ ర్యాంకు మంత్రులు కాగా, మిగిలిన వారు సహాయ మంత్రులుగా కొనసాగుతున్నారు.

# ఉప్పల్ డివిజన్లో సెవెన్ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమాన్ శంకుస్థాపన

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి..





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ డివిజన్ లోని సెవెన్ హిల్స్ కాలనీ కమాన్(ముఖ ద్వారం) భూమి పూజ గురువారం జరిగింది.భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు.కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీలవాసుల సమక్షంలో కమాన్ శంకుస్థాపన (భూమి పూజ ) వైభవంగా జరిగింది.సెవెన్ హిల్స్ కాలనీ ముఖధ్వరం నిర్మాణానికి సహకరిస్తున్న కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను కాలనీ సభ్యులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యకంగా అభినందించారు ఈ కార్యక్రమం లో సెవెన్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ గుప్తా ,మధుకర్ రెడ్డి ,విజేందర్ రెడ్డి ,సల్లాప్రభాకర్రెడ్డి,శ్రీనివాస్ ,వెంకటేష్ ,రమ్రెడ్డి ,లక్ష్మణచారి ,బాలేశ్వరయ్య,రామయ్య సోమిరెడ్డి నారాయణ ,సత్తయ్య ,ఎల్లయ్య ,మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలైకి అయ్యప్ప స్వాముల పాదయాత్ర





**అక్షర విజేత షాద్నగర్ :** స్వామి అయ్యప్ప సేవలో మాలధారణ వేసిన భక్తులు శబరిమలైకి పాదయాత్రతో బయలుదేరారు.స్థానిక శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప భక్తులకు గురుస్వామి శ్రీ గిరీష్ సతీషన్ నాయర్ ఇరుముడులు కట్టి వారిని సాగనంపారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమ్రోగింది. భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు. స్వాములు నిఖిల్ స్వామి, ప్రశాంత్ స్వామి,మహేందర్ స్వామి,రోహిత్ స్వామి,మణి స్వామి పాదయాత్రకు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో సీకేర రమేష్, మల్లేష్ స్వామి,శ్రీను స్వామి, సిద్ధాల శ్రీనాథ్ తదితరులతో ఆలయ కమిటీ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి రెటికల్ నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

# అధికారికం సంతోషం.. నిధులు లేవు.. బాధాకరం..

### సదరు ఉత్సవాలకు నిధులు కేటాయించండి.

### యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్



**అక్షరవిజేత,షాద్నగర్ :** సదర్ ఉత్సవాలను అధికారిక పండుగగా ప్రభుత్వం గుర్తించడం చాలా సంతోషకరమని, అయితే ప్రభుత్వం ఈ ఉత్సవాల నిర్వహణకు నిధులు కేటాయించకపోవడం దారుణమని యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్ అన్నారు. స్థానిక యాదవ్ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దీపావళి తర్వాత యాదవ సంఘం నాయకులు, యాదవ సోదరులు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకునే పండుగ సదర్ ఉత్సవం అని ఆయన పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీన హైదరాబాదు ఇందిరా పార్కులో జరిగే సదర్ ఉత్సవాలను బతుకమ్మ ఉత్సవాలు, బోనాల ఉత్సవాల తరహాలోనే భారీ ఎత్తున నిర్వహించడం సంతోషకరమన్నారు. అయితే సదర్ ఉత్సవాలకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉత్సవాల నిర్వహణకు వెంటనే రూ. 10 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక్కో వేదికకు రూ. ఐదు లక్షలు, ఊరేగింపుల నిర్వహణకు మూడు లక్షల చొప్పున నిధుల మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సదర్ ఉత్సవాలకు సంబంధించి ప్రభుత్వం కమిటీలతో సమావేశం ఏర్పాటు చేయాలని, కమిటీలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున ఆర్థిక సాయం చేయాలని అన్నారు. అదేవిధంగా ఉత్సవాలకు సంబంధించిన విధివిధానాలను ప్రభుత్వమే రూపొందించాలని ఆయన కోరారు. యాదవుల ప్రతిష్ట పెంచేలా అత్యంత భారీ ఎత్తున జరిగే ఈ కార్యక్రమానికి యాదవ సంఘం నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అంజన్ యాదవ్, కేశవులు యాదవ్, తిరుమల యాదవ్, సాయి కుమార్ యాదవ్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మైగూడలో ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం

### ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో..



**అక్షర విజేత, కీసర దమ్మాయిగూడ :** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో గల ఆర్ ఎస్ ఎస్ కార్యాలయం బృందావనం నిలయం, కాప్రా (దమ్మాయిగూడ మెయిన్ రోడ్డు) నందు మధుకర్ స్మారక సేవా సమితి, సికింద్రాబాద్ వారి సౌజన్యం తో 14-10-2025 ( పుష్యమీ నక్షత్రం) రోజు నిర్వహించినస్వర్ణామృతప్రాసన దమ్మైగూడలోవితరణ కార్యక్రమానికి సమితి కోశాధ్యాక్షులు ఆకుల శ్రీనివాస్ మరియు స్థానిక సభ్యులు వంగేటి బాల్ రెడ్డి , వరాహగిరి వెంకటకృష్ణ , జొన్నలగడ్డ వెంకటరమణ, కంచుకంట్ల యాదగిరి , వంగేటి అంజి రెడ్డి, కెవివి సత్యనారాయణ,జీకుర్ రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్యముగా తిమ్మాయిపల్లి లో జనహిత సేవా ట్రస్ట్ వారి ద్వారా నడప బడుతున్న జనహిత జానకి జీవన్ స్కూల్ ( ఫిజికల్లి ఛాలెంజ్డ్ ) పిల్లలు (17) మంది. ఆ స్కూల్ నిర్వాహకులు శ్రీదేవి %డ% వారి అధ్యాపక బృందం వచ్చి 14-10-2025 ఉదయం 9:00 గంటలకు మరల 15-10-2025 ఉదయం 8.00 నుండి సాయంత్రం 5.00 వరకు నిర్వహించడం జరిగినది. ఈ రెండు రోజుల లో 175 మంది చిన్నారులు ఈ స్వర్ణామృతప్రాసన నిచుక్కలరూపంలోస్వీకరించారు.కావున దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని ప్రజలందరూ వారి పిల్లలకు ఒక సంవత్సరం నుండి పదహారు (16) సంవత్సరముల వయసు లోపు పిల్లలకు ఈ స్వర్ణామృతప్రాసన కార్యక్రమం ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఆర్ ఎస్ ఎస్ కార్యాలయం బృందావనం నందు జరుగుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి

### బిసి జెఎసి చేపట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్ కు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం సంపూర్ణ మద్దతు

### ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్

**అక్షర విజేత షాద్నగర్ :** బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'-(బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా షాద్నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా పాల్గొంటామని తెలిపారు ఈ సందర్భంగా ఎం పవన్ చౌహాన్ మట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీని భూస్థాపితం చేయాలని అన్నారు..



# నాగపూర్ కు ప్రయాణం అంటేనే భయం.! అనే కథనానికి స్పందన








అక్షర విజేతకు రోజురోజుకు పెరుగుతున్న ప్రజలలో ఆదరణ



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని బుధవారం 15 అక్టోబర్ 2025 రోజు అక్షర విజేత జాతీయ దినపత్రికలో వచ్చిన నాగపూర్ కు ప్రయాణం అంటేనే భయం.! అనే శీర్షిక వచ్చిన విషయం అందరికీ తెలిసినదే ఈ విషయాన్ని అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా అక్షర విజేతలో వచ్చిన కథనాలకు ఉన్నత అధికారులు స్పందించడం తో ప్రజలలో మంచి స్పందన వస్తుంది ఇలాంటి మరిన్ని కథనాలు రాసి మండల అభివృద్ధికి తోడ్పడాలని మండల ప్రజలు కోరుతున్నారు

# జవహర్ నగర్ లో వెంటనే ఇండ్ల కూల్చివేతలు ఆపివేయాలి అని బిజెపి ఆధ్వర్యంలో నిరసనలు

### ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేసిన బీజేపీ నాయకులు..

### జవహర్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షులు కళికోట కమలాకర్, ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో..

**అక్షర విజేత,కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోనిమేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ సూచన మేరకు. దాదాపు మూడు లక్షల పైచిలుకు నివసించే జవహర్ నగర్ ప్రజలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను కేవలం 130 పైచిలుకు కొద్ది మందికి మాత్రమే ఇచ్చి మిగిలిన ప్రజల ఇండ్లను కూల్చడం వారి ఇంటి టాక్స్ లు తీసుకోకుండా, రిజిస్ట్రేషన్ చేయకుండా ఇల్లుకు పర్మిషన్ లు ఇవ్వకుండా ఇల్లు కూల్చివేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తు, సామాన్య ప్రజల జీవితాలతోచెలగాటమాడుతుంది.జవహర్ నగర్ లో పేదల ఇండ్ల కూల్చివేతలపై కాంగ్రెస్ ప్రభుత్వం మరియు రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.జవహర్ నగర్ పేదల ఇండ్ల విషయంలో ప్రభుత్వం మరియు అధికారులు మానవతా దృక్పథంతో మెలగాలి.ఎన్నిసార్లు జ్యోతిబాపూలే ప్రజాదర్బాల్లో, కలెక్టర్ ఆఫీస్ ప్రజాధర్బాల్లో, మున్సిపల్ కార్పొరేషన్ లో జవహర్ నగర్లో ఇల్లు నిర్మించుకోవడానికి ఇంటి పరిమిషన్ ఇవ్వాలని వినతి పత్రాలు ఇచ్చిన స్పందించని కాంగ్రెస్ అధికార ప్రభుత్వంసిగ్గు సిగ్గు సిగ్గు సిగ్గుఈరోజు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పేదల ఇల్లు కూల్చివేతలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చ్వేయడం జరిగింది.మరియు మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంటనే ఈ కూల్చివేతలను ఆపి వేయించాలి అలాగేపేదల జీవితాలతో చెలగాటం ఆడవద్దు . అధికారంలో ఉన్నవారు వెంటనే ఇంటి పర్మిషన్లు ఇప్పించాలి.జవహర్ నగర్లో దాదాపు 35 సంవత్సరాల క్రితం కూలి నాలి చేసుకుని జీవనం కొనసాగించే నిరు పేదలు ప్రభుత్వ స్థలంలో పూరి గుడిసెలు నిర్మించుకొని నివసిస్తున్న క్రమంలో అప్పుడు కూడా ప్రభుత్వ అధికారులు ఇబ్బందులు పెడితే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పేదలకు అండగా ఉండి జవహర్ నగర్ లోని వివిధ బస్తీలను కాపాడి నిలబెట్టడం జరిగింది. ఇది జగమెరిగిన సత్యం.గత కొద్ది రోజులుగా రెవెన్యూ అధికారులు వివిధ కారణాలతో పేదల ఇళ్లపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తూ కూల్చివేతలకు పాల్పడడం విచారకరం.జవహర్ నగర్ ప్రత్యేక గ్రామ పంచాయతీగా 20 సంవత్సరాలు ఆ తరువాత 5 సంవత్సరాలకు పైగా మున్సిపల్ కార్పొరేషన్ గా ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇంటి టాక్స్ లు, కరెంటు బిల్లులు, నీటి బిల్లులు కడుతూ నివసిస్తున్నారు.దాదాపు 100కు పైగా బస్తీలుగా ఏర్పడి దాదాపు 3 లక్షల వరకు జనాభా ఉన్న జవహర్ నగర్ లోని ప్రజలు ఇంకా అభద్రతభావం లోనే ఉన్నారు.ఇప్పటికైనా ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని మరియు అధికారులను జవహర్ నగర్ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలకు అండగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంతోష్ గుప్తా, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లిఖిత యాదవ్, స్థానిక జవహర్ నగర్ బిజెపి ప్రధాన కార్యదర్శులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, బిజెపి కార్యదర్శులు నవీన్ కురుమ, ఓరుగంటి లత, బీజేవైఎం మాజీ అధ్యక్షులు రామ్ నాయక్, బీజేవైఎం ఉపాధ్యక్షులు శశాంక్ సింగ్ రాహుల్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ రెడ్డి, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు జ్యోతి, కార్యవర్గ సభ్యులు శివప్రసాద్, పోచప్ప, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి మత్తులో సిఆర్పిఎఫ్ అరుంధతి నగర్ కాలనీ జవహర్ నగర్ లో అమ్మవారి విగ్రహం ధ్వంసం

### సానుకూలంగా స్పందించిన జవహర్ నగర్ పోలీసులు అశాంతి సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ..





**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం , జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని నిన్న రాత్రి సుమారు 9:30 నిమిషాలకు సిఆర్పిఎఫ్ అరుంధతి నగర్ కాలనీలో మహంకాళి అమ్మవారి దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు గంజాయి మత్తులో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు.ఆ దుండగులలో ఒకరిని కాలనీ వాసులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకి అప్పజెప్పడం జరిగింది.అరుంధతి నగర్ కాలనీ వాసులు బజరంగ్దళ్ మరియు హిందు వాహిని వారిని సంప్రదించగా నిన్న అర్థ రాత్రి బజరంగ్దళ్ మరియు హిందు వాహిని కార్యకర్తలు పోలీస్ స్టేషన్ కి చేరుకొని ఆ దుండగుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.ఈరోజు ఉదయం బజరంగ్దళ్, హిందు వాహిని, జవహర్ నగర్ బిజెపి నాయకులు సీఆర్పీఎఫ్ కాలనీవాసులు పోలీస్ స్టేషన్లో సీఐ మరియు ఎస్సై ని కలిసి కచ్చితంగా దుండగులు మీద కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని చెప్పడం జరిగింది.సీఐ సైదయ్య సానుకూలంగా స్పందించి గంజాయి మత్తులో అశాంతి సృష్టించే ఇలాంటి దుండగులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ విషయంలో తక్షణమే స్పందించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్న జవహర్ నగర్ సీఐ సైదయ్య కి మరియు బాలాజీ నగర్ సెక్టర్ ఎస్సై రాము నాయక్కి ప్రత్యేక ధన్యవాదాలు.

# చక్రిపురం చౌరస్తాలోసిగ్నల్స్ వెలగక ట్రాఫిక్ అస్తవ్యస్తం

### సిగ్నల్స్ వెలుగాక అవస్థలు పడుతున్న వాహనదారులు, పాదచారులు...





**అక్షర విజేత, కాప్రా చర్లపల్లి :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్లో చక్రిపురం చౌరస్తాలో సిగ్నల్స్ పనిచేయకపోవడం మూలంగా చౌరస్తాలో ఉదయం సాయంత్రం వేళల్లో విపరీతమైన ట్రాఫిక్ తో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు 4 దిక్కుల ఆగకుండా వెళ్తుండడంతో పాదచారులు ముఖ్యంగా చర్లపల్లి పారిశ్రామిక వాడకు కాలినడకన వెళ్లే కార్మికులు ఇబ్బందులు పడుకుంటూ భయంతో రోడ్డు దాటాల్సిన పరిస్థితి.ఇకనైనా రాచకొండ కమిషనరేట్, కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసు అధికారులు స్పందించి చక్రిపురం చౌరస్తాలో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను మరమ్మతులు జరిపి చౌరస్తాలో ఎదురవుతున్న ట్రాఫిక్ ఇక్కట్లను పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు, పాద చారులు చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏడుపాయల ఆలయానికి మరమ్మతులు చేపట్టి సర్వాంగసుందరంగా ఆధునీకరించాలి





### ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని రూ 2 కోట్ల నిధులను విడుదల చేయాలి

**అక్షరవిజేత,పాపన్నపేట :** భారీ వరదల వల్ల నష్టపోయిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయానికి ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులను మంజూరు చేసి తక్షణమే మరమ్మతులు చేపట్టి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ఆధునీకరించాలని యాత్రికులు ,భక్తులు కోరుతున్నారు. తెలంగాణ ప్రజల కొంగుబంగారం, ఆరాధ్య దేవత వనదుర్గా భవాని అమ్మవారిని దర్శించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం నుండే కాక, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా వివిధ రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. ఇటీవల భారీ వరదల వల్ల సింగూర్ ప్రాజెక్ట్ నుండి భారీగా నీరు విడుదల చేయడంతో వందలాది టీఎంసీల నీరు ఏడుపాయల ఆలయం మీదుగా ప్రవహించింది. దీంతో ఆగస్టు 14 నుండి రెండు నెలల పాటు ఏడుపాయల ఆలయం జలదిగ్భందంలో చిక్కుకొని నీట మునిగింది. ఆలయానికి చెందిన ప్రసాద కౌంటర్, ప్రధాన ఆలయం చుట్టూ ఐరన్ గ్రిల్స్, భక్తుల క్యూ లైన్స్, భక్తులకు నీడ కోసం వేసిన రేకులు, ఇనుప జాలీలు సైతం మంజీర లో కొట్టుకుపోయాయి. ఆలయంలో నుండి భారీగా నీరు ప్రవహించడంతో ఆలయానికి సైతం తీవ్ర నష్టం జరిగింది. ఆలయ రూపు రేఖలు కళావిహీనంగా మారాయి. వరదల వల్ల ఏడుపాయల ఆలయానికి సుమారు రెండు కోట్ల రూపాయల నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారు. ఇటీవల వరద నష్టం అంచనా వేయడానికి పరిశీలన నిమిత్తం వచ్చిన కేంద్ర రాష్ట్ర స్థాయి అధికారుల బృందానికి ఏడుపాయల ఆలయానికి చెందిన నష్టం వివరాలను ఆలయ అధికారులు అందించారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే నిధులను మంజూరు చేయించి ఆలయానికి శరవేగంగా మరమ్మత్తుల పనులను పూర్తి చేసి, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ఆధునికరించి పూర్వ వైభవం తీసుకురావాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న ఏడాదికి 12,000 వెంటనే అమలు చేయాలి.

### వ్యవసాయ కార్మికులకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలి.

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య డిమాండ్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సంపదను సృష్టిస్తూ దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశానికి హాజరై ప్రసంగించారు. రెక్కల కష్టం చేసి సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల జీవనం దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకుతినటానికి తిండి, ఉండటానికి ఇల్లు, కట్టుకోవటానికి బట్ట కరువైందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12000 ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆరోపించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేయటం సిగ్గుచేటు అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలన్నారు. వ్యవసాయ కార్మికులు సంపాదించే సంపాదనలో 90 శాతం విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 7500 పింఛన్ మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వచ్చిన వ్యవసాయతర కార్మికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున వారికి ఉపాధి కల్పించాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిబ్బంది వేతనాలు పెంచాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. అధిక ధరలను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయి అన్నారు. అసైన్మెంట్ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలన్నారు. పేదల ఆధీనంలో ఉన్న ఇండ్ల స్థలాలకు పట్టా హక్కులుకల్పించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. నవంబర్ 3,4 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు కార్యకర్తలకు నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లిరాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ పోసనబోయిన హుస్సేన్, సోమపంగా జానయ్య, నల్ల మేకల అంజయ్య, పటాన్ మహబూబ్ అలీ, జంపాల స్వరాజ్యం, మిట్టపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగీకార్ 2025" - కేంద్ర పథకాలపై అవగాహన కార్యక్రమం

### నాగారంలో ప్రజలకు అవగాహన కల్పించిన మున్సిపాలిటీ..






**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో, కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే "అంగీకార్ 2025" కార్యక్రమం గురువారం ఉదయం 10:30 గంటలకు సుర్వి బాబయ్య గౌడ్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు ప్రధానమంత్రి స్వనిధి, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, ప్రధానమంత్రి ఉజ్జ్వల యోజన, ప్రధానమంత్రి అవాస్ యోజన 2.0 వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. లబ్ధిదారుల ఎంపిక విధానం, దరఖాస్తు ప్రక్రియ, ప్రతీ పథకం ప్రయోజనాలు గురించి స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఈ పథకాల మేళవింపు ఎలా కలుగుతుందన్న అంశంపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ పథకాలు అందరికీ అందుబాటులో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది" అని తెలిపారు. కార్యక్రమం ముగింపులో ప్రజల ప్రశ్నలకు అధికారులు ప్రత్యక్షంగా సమాధానాలు ఇచ్చారు. ప్రజలు కార్యక్రమాన్ని సానుకూలంగా స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ మేనేజర్ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ బి. నాగేశ్వర రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయి రాజ్, ఎంవిరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్, అన్ని వార్డుల వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, స్ట్రీట్ వెండర్లు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీలకు 42%శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం అక్టోబర్ 18 నా రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలి




**అక్షర విజేత, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** ఈనెల 18న రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మరియు జాతీయ బిసి సేన అధ్యక్షులు కృష్ణ. మరియు జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు సదా శ్రీను. ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర బందును బీసీసీఎల్ విజయవంతం చేయాలని. బీసీ సేన షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ అప్ప పిలుపు ఇచ్చారు, స్థానిక సంస్థలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్తో పోరాటం ముమ్మర మవుతుంది, ఎన్నికల ప్రకటన అనంతరం రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే ఆదేశాల సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, పేర్కొన్న నేపథ్యంలో బిసి ఐకాసా పిలుపుతో ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా బందు నిర్వహించబడుతుంది, ఈ బందును బీసీ సేన తాలూకా అధ్యక్షులు ఉద్యమ నాయకుడు కత్తి చంద్రశేఖర అప్ప పిలుపునిచ్చారు, ఆయన మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న, ఈ ఉద్యమం కేవలం ఒక ప్రాంతానికి లేదా పార్టీకి సంబంధించిన. ది కాదు ఇది ప్రతి బీసీ వర్గానికి సంబంధించిన న్యాయమైన హక్కు కోసం కొనసాగుతున్న పోరాటం 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు మా ఉద్యమం ఆగదు అని తెలిపారు, అదే రోజు ఉదయం షాద్నగర్ ముఖ్య కూడలిలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు, షాద్నగర్ మరియు. పరిసర ప్రాంతాల అన్ని వర్గాల అన్ని కులాల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని బీసీలకు సంఘీభావం తెలియజేయాలని. ఆయన కోరారు, అదేవిధంగా 18వ తేదీన ఆసుపత్రులలో మరియు మందుల దుకాణాలు మినహా మిగతా అన్ని. వ్యాపార సంస్థలు దుకాణాలు బందులో పాల్గొని ఉద్యమ విజయానికి తోడ్పడాలని. కత్తి చంద్రశేఖర అప్ప పిలుపునిచ్చారు

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వెంటనే బిల్లులు అందించాలి

### నిర్మాణాల పురోగతి ని ఆన్లైన్ లో వెంటనే నమోదు చేయాలి

### పాపన్నపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### పొడిఛన్ పల్లి గ్రామంలోని ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రం- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను

### క్షేత్రస్థాయిలో పరిశీలించిన

### కలెక్టర్ రాహుల్ రాజ్





**అక్షరవిజేత,పాపన్నపేట :** నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలని,దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం పాపన్నపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని, ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకుండా అధికారులు చూసుకోవాలన్నారు. తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని, కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు . కొనుగోలు కేంద్రలాలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే, తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడే ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను , గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియ ను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. నాణ్యతగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పొడిఛన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న వారికి బిల్లులు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కిచ్చన్న కార్యాలయం కిటకిట

### తుక్కుగూడ ఆఫీసులో కేఎల్ఆర్ ను కలిసిన జనం,







**అక్షర విజేత, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** కిచ్చన్న కార్యాలయం కిటకిటలాడిపోయింది, సమస్యల పరిష్కారం పై అధికారులకు ఫోన్ తుక్కుగూడ ఆఫీస్ లో కేఎల్ఆర్ ను కలిసిన జనం అనేక సమస్యలు ఇబ్బందులతో తుక్కుగూడ కార్యాలయాన్ని బారులు తీరిన జనం సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు, కేఎల్ఆర్ బడంగ్పేట్ కార్పొరేషన్ రంగనాయకులు కాలనీలో గుడి కట్టుకుంటామని ఎస్టీలంతా కలిసి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు, నిరుపే నిరుపయో గంగా ఉన్న పాత వాటర్ ట్యాంకులు తొలగించి. ఆ స్థలాన్ని గిరిజన ఆరోగ్య దేవం కట్టుకునేందుకు కేటాయించాలని కమిషనర్ను కోరారు, ఇవాళ తుక్కుగూడ. కార్యాలయానికి వివిధ సమస్యలపై భారీగా జనం తరలివచ్చారు, కందుకూరు మండలం సరస్వతి గూడ గ్రామంలో నెలకొన్న ఓ వివాదని పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను కేఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు, మేషరం నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న చర్చి ఫాదర్స్ పాస్టర్లు లక్ష్మారెడ్డి ని కలిశారు, క్రిస్మస్ పండుగ మహంకాల్ విలేజ్ లో చర్చికి నీళ్ల సదుపాయంపై చర్చించారు, ఇలా అనేక సమస్యలతో వచ్చిన వారి ఇబ్బందులను. తీర్చాలని వెంటనే అధికారులు వ్యక్తిగత సిబ్బందికి కిచ్చన్న లక్ష్మారెడ్డి, సూచించారు,

# గుంతల మయంగా మారిన రోడ్డు

### ప్రయాణం చేయాలంటే భయపడుతున్న వాహనదారులు

### శ్రమదానం చేసి గుంతలను పూడ్చిన ఆటో డ్రైవర్లు

### అభినందించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హనుమంత్ రావు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆలోచించకుండా రాళ్ల చిట్టంపల్లి, మైలార్ దేవరంపల్లి గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు గుంతల మయంగా మారిన రోడ్డును స్వయంగా బాగు చేశారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోని వికారాబాద్ నుండి రాళ్ల చిట్టెంపల్లి వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారడంతో రాళ్ల చిట్టంపల్లి, మైలారం దేవరం పల్లి గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు రాజు, రత్నం, చింటూ, భుజంగం ఆనంద్ లు కలిసి గుంతల మయంగా మారిన రోడ్డును బాగు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతల మయంగా మారిన రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటే నరకయాతన పడవలసిన పరిస్థితి దాపురించిందని ఆవేదనను వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం ఉన్న రోడ్ల పరిస్థితి దారుణంగా మారిందని అన్నారు. ఎవరో వచ్చి రోడ్లు బాగు చేస్తారని ఆలోచన చేయకుండా గుంతల మయంగా మారిన గుంతలను స్వయంగా మేమే పూడ్చుకుంటున్నామని అన్నారు. గుంతల మయంగా మారిన రోడ్డు మార్గంలో ప్రయాణం చేస్తుంటే చాలామంది కిందపడి గాయాల పాలైన సందర్భాలు కోకొల్లలని అన్నారు. ఆటో డ్రైవర్లు గుంతల మయంగా మారిన రోడ్లను పూడ్చడంతో అటువైపు వెళ్లే వాహనదారులు వారిని అభినందించారు. స్వయంగా బార్వాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హనుమంత్ రావు వారిని ఆప్యాయంగా పలకరించడంతోపాటు అభినందించారు.

# డాక్టర్ జెలమోని రవీందర్ ముదిరాజును సత్కరించిన అరవింద్ కుమార్ గౌడ్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలుగుదేశం పార్టీ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బడుగు బలహీన వర్గాలలో ఒక విలువైన బి.సి నాయకులు అరవింద్ కుమార్ గౌడ్ నివాసంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన బి.సి నాయకులు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి జలమోని రవీందర్ ముదిరాజ్ కి రాజధాని ఢిల్లీలో మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పేదలకు సామాజిక కార్యక్రమాలు చురుకుగా ప్రజలలో మమేకమై నిరంతరం చేసే సేవల గుర్తించి డాక్టరేట్ యూనివర్సిటీ అవార్డు పోందిన రవీందర్ ని శాలువాతో సన్మానించారు. తెలుగు దేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ సంధ్య పోగు రాజశేఖర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మోమిన్ పేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా

### పట్టణ పరిసరాల్లో పరిశ్రమలు ఏర్పాటుకు సహకరిస్తాం

### రాబోయే ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా ఎన్నుకుంటే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలకై పారిశ్రామిక వాడను తీసుకువస్తా

### మోమిన్ పేట స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఎండి అప్సర్ షరీఫ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మోమిన్ పేట మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి మోమిన్ పేట పరిసరాల పరిధిలో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మోమిన్ పేట గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఎండి అప్సర్ షరీఫ్ పేర్కొన్నారు. గురువారం మోమిన్ పెట్ట స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఎండి ఆఫ్సర్ షరీఫ్ విలేకరులతో మాట్లాడుతూ, మోమిన్ పేట పరిసర ప్రాంతాల్లో నిరుద్యోగ యువకుల కోసం పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మోమిన్ పేట గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయాలని ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ బరిలో నిలుస్తున్నానని ఆయన అన్నారు. ఒక్కసారి అవకాశం కల్పిస్తే మోమిన్ పేట రూపురేఖలు మార్చి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని ఆయన అన్నారు. ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలుస్తానని ఆయన తెలిపారు.

# రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యను కలిసిన మ్యాకల జయరాములు



**అక్షరవిజేత,పాపన్నపేట :** బిసి ఉద్యమనేత, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ను మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయరాములు మర్యాదపూర్వకంగా కలిశారు. పూర్వపు విషయాలను గుర్తు చేసుకున్నారు.బిసి హాస్టల్ అంబర్ పేట లో ఉండి చదువు కొన్న విషయాలను,చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అప్పటి కష్టాలు, అప్పటి పోరాటాలు గుర్తుచేసుకున్నారు. కష్టకాలంలో ఎదుర్కొన్న విషయాలను ప్రస్తావించారు. విద్యార్థి దశ నుండి ఉద్యమాలకు ఆర్.కృష్ణయ్య శ్రీకారం చుట్టారని, హాస్టల్ సీట్లగురించి, రియంబర్స్ మెంట్ రావడం లేదంటే వారికోసం బిసి వెల్ఫేర్ అఫీసుకు వెళ్ళడం - మెస్ చార్జీలు,తదితర విషయాలపై నిరంతరం పోరాడే వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని జయరాములు కొనియాడారు. బిసి ల కోసం పోరాట పటిమతో ముందుకు వెల్దామని కృష్ణయ్య పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా నుండి పెద్దయెత్తున బిసి ఉద్యమంలో పాల్గొనేలా శ్రమించాలని జయరాములు కు కృష్ణయ్య సూచించారు.

# ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. ఈ నెల 18 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా వికారాబాద్ తెలంగాణా సాంఘీక సంక్షేమ గురుకుల పాటశాల కొత్త గడి (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాలు, ఆదాయం సర్టిఫికెట్ లకు సంబంధించి నకలు ప్రతులు జత పరచాలని సూచించారు.

# నేడు తెరుచుకొనున్న ఏడుపాయల దుర్గాదేవి అమ్మవారి ఆలయం

## సంప్రోక్షణ-ప్రత్యేక పూజల మధ్య అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు

## నేటి నుండి గర్భాలయంలో దుర్గమ్మ దర్శనాలు ప్రారంభం





**అక్షరవిజేత,పాపన్నపేట :** సింగూరు ప్రాజెక్టు నుండి భారీగా మంజీర నీటి ప్రవాహం ఉండటంతో 62 రోజులపాటు జలదిగ్బంధంలో ఉన్న వనదుర్గా మాత ఆలయం ప్రస్తుతం నీటి ఉధృతి తగ్గడంతో నేడు శుక్రవారం ఉదయం దుర్గాదేవి అమ్మవారి ప్రధాన ఆలయాన్ని తెరువనున్నట్లు ఆలయ కార్యనిర్వహన అధికారి చంద్రశేఖర్ తెలిపారు .ఆలయాన్ని పూర్తిగా శుద్ధి చేసి శుక్రవారం ఉదయం ప్రధాన ఆలయం గర్భాలయంలో వనదుర్గాభవానీ మాత అమ్మవారికి సంప్రోక్షణ-ప్రత్యేక పూజల మధ్య పంచామృతంతో ఈఓ చంద్రశేఖర్, ఆలయ ప్రధాన పూజారి శంకర్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ప్రత్యేక విశేష పూజలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తుల దర్శనానికి ఆలయ అధికారులు అనుమతించనున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ పూటకో మాట!

## మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్.!!




**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్ అధ్యక్షతన పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నాడు అని ఒకసారి రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధ్యమని ఓసారి.. పార్టీ పరంగా అని మరోసారి.. బిల్లుల ద్వారా ఇస్తామని ఇంకోసారి.. ఆర్డినెన్స్ అని ఓనాడు.. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత అని ఇంకోనాడు.. జీవో ద్వారా అని మరో నాడు.. ఇట్ల ఒకే అంశంపై ఐదు విధాలుగా మాట్లాడటం కాంగ్రెస్ నేతలకే చెల్లుతుందని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై బి ఆర్ ఎస్ కే స్పష్టత ఉందని ,ఓబీసీ శాఖ ఉండాలని కోరింది కేసీఆర్ అని గుర్తు చేశారు. పత్రిక సమావేశ కార్యక్రమంలో శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, శివంపేట గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, శివంపేట మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# పార్ధివ రథాల సంఖ్యను పెంచాలి

## సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రోజురోజుకు దిన, దిన అభివృద్ధి చెందుతున్న సూర్యాపేట పట్టణంలో పార్థివ రథాలు మూడే ఉండటంవల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురైతున్నారని వాటి సంఖ్యను ఆరుకు పెంచాలని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని సీతారాంపురం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీలో రెండు లక్షలకు పైగా ప్రజలు నివాసం ఉంటున్నారని రోజు అనేక మంది వివిధ కారణాల మూలంగా చనిపోతున్నారని వారికి అనుగుణంగా పార్థివ వాహనాలు లేకపోవడం పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సూర్యాపేట పట్టణంలో హిందువులకు, ముస్లింలకు, క్రైస్తవులకు మతాలవారీగా ఒక్కొక్కటి చొప్పున పార్థివ రథాలను పురపాలక సంఘం వారు కేటాయించారని అవి రెండు లక్షల పైగా ఉన్న సూర్యాపేట పట్టణ ప్రజలకు అసౌకర్యంగా ఉన్నాయని వాటి సంఖ్యను ఆరుకు పెంచాలని కోరారు. ఒకే మతం వారు ఇద్దరు ముగ్గురు ఒకేరోజు చనిపోయిన సందర్భంగా సమస్య తీవ్రంగా ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజలకు సౌకర్యం మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్, టేకుల సుధాకర్ పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతంరిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాలి

## నారబోయిన కిరణ్ ముదిరాజ్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా రంగంలో, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్ కుమార్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు ఈ మేరకు తెలంగాణ జన సమితి నియోజకవర్గ బృందంతో కలిసి ఆయన స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు (బీసీలు) రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లను పెంచాలని సంవత్సరాలుగా జరుగుతున్న ఉద్యమాలను రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా పరిగణనలోకి తీసుకుంది. సమగ్ర కుల గణన అనంతరం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లును, అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించింది అన్నారు అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి పార్లమెంటులో చట్టం చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఫలితంగా బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో నష్టం కలుగనున్నది అని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ మచ్చలకూరి గోపి మాట్లాడుతూ తెలంగాణలో సామాజిక న్యాయం కొనసాగాలి అంటే ఈ రిజర్వేషన్ బిల్లును తక్షణమే పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని కోరారు విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ మాట్లాడుతూ బిల్లును తక్షణమే రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి రక్షణ కల్పించవలసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో డీజిల్ సెల్ జిల్లా కార్యదర్శి భాషా బోయిన వేణు రాజ్ యువజన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగు నాయక్ జన సమితి జిల్లా నాయకులు సుమన్ నాయక్ బీసీ సెల్ జిల్లా నాయకులు పిట్టల మురళి భరత్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గజ్వేల్ సెయింట్ జోసెఫ్స్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



**అక్షర విజేత గజ్వేల్ :** నాడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలలో అండర్-14 విభాగం లో బి.వేణు 7వ తరగతి, ఎస్ కె .అనస్ పాషా 8వ తరగతి,ఎం.అక్షిత్ 8వ తరగతి ఉత్తమ ప్రతిభ కనబరచి ఎం అక్షిత్, ఎస్.కె అనస్ పాషా ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. సెలెక్ట్ కాబడిన క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. విద్యార్థులను మరియు క్రీడాకారులను తీర్చిదిద్దినటువంటి పి.ఈ.టి ఎన్.నర్సింలు ను పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సుష్మా , కరస్పాండెంట్ సిస్టర్ బ్రిజిట్ , సిస్టర్ షౌరి ట్రెసా, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

# తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సర్వేలో భాగస్వాములు కావాలి

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ విజన్ - 2047" అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని, ఈ సర్వేలో ఉద్యోగులు, అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనేలా సిటిజన్ సర్వే చేపట్టారని అన్నారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటికే ప్రజలు, ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సర్వేలో ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదీన సర్క్యులర్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వ తేదీ వరకు కొనసాగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను, %ు=% కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు. ఈ సర్వేలో పాల్గొనేందుకు http//www.telangana.gov.in/telanganarisingఅనే లింక్ ద్వారా పాల్గొనాలని సూచించారు.

# యాట నర్సిములును పరామర్శించిన మాజీ ఎఫ్ టి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ యాట మల్లయ్య కుమారుడు యాట నర్సిములు బుధవారం ఉదయం బైక్ యాక్సిడెంట్ కావడంతో తీవ్రంగా గాయాలు కాగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న యాట నర్సిములును మాజీ రాష్ట్ర ఎఫ్ డి సి చైర్మన్ గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని అని ఆధర్య పడవద్దని సానుభూతి తెలిపారు. వీరితో పాటుగా బీఆర్ యస్ యూత్ నాయకులు బొల్లు అయిల్లయ్య, రంజిత్ రెడ్డి,గోళ్లేనా నర్సిములు, ఈరమైనస్వామి, కాదుర్ల మహేష్, తదితరులు ఉన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## రేపటి బీసీ బంద్ కు తెలంగాణ జన సమితి మద్దతు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా రంగంలో, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ జన సమితి ఆద్వర్యంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు దువ్వ వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చవలనీ తెలిపారు. వెనుకబడిన వర్గాలకు (బీసీలు) రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లను పెంచాలని సంవత్సరాలుగా జరుగుతున్న ఉద్యమాలను రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా పరిగణనలోకి తీసుకుంది. సమగ్ర కుల గణన అనంతరం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లును, అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి పార్లమెంటులో చట్టం చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనీ ఆరోపించారు. ఫలితంగా బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో నష్టం కలుగనున్నదనీ అన్నారు. అందువలన, కలెక్టర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించవలసినదిగా కోరారు. బిల్లును తక్షణమే రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి రక్షణ కల్పించవలసిందిగా, ఆచరణలోకి తేవలసిందిగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ పార్టీ నేతలు మర్రి కిరణ్, తమలపాకుల గంగాధర్, సుంకరి గంగాధర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మేయర్





**అక్షర విజేత ఖమ్మం:-** స్థానిక 58 డివిజన్ నందు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 20 లక్షల జనరల్ నిధులతో డ్రైయిన్ శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ.అనంతరం 51 డివిజన్ నందు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్ చార్జ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, డివిజన్ నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నాంపల్లి శంకరయ్య, నల్లమల వేణు, పెడేటి రమేష్, ఏటుకూరి కోటేశ్వరరావు, జమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, నల్లమల సుధాకర్, నూతక్కి నాగార్జున,బత్తుల శ్రీను, చెరుకూరి ఉష, సాగర్ మరియు కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి






**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా పరిస్థితులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే డిజిటల్ క్లాస్‌రూమ్‌లను పరిశీలించి, బోధనా విధానాన్ని సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఆనాడు కేసీఆర్, పాలనలో చేసిన అభివృద్ధి వలననే ఈ పాఠశాలలు నేడు మంచి స్థాయిలో నిలిచాయి. కానీ ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను పూర్తిగా విస్మరించింది. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తోంది,"అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటాం












## పార్టీ కోసం కష్టపడిన వారికే పార్టీ గుర్తిస్తుంది

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పార్టీని పటిష్టం చేయడానికి పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికి దేశవ్యాప్తంగా యువత, మహిళలు, అణగారిన వర్గాల గొంతుక వినిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారికే పదవులు లభిస్తాయని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఏఐసిసి అబ్జర్వర్ రిజ్వాన్ అర్షద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, నిజామాబాద్ పట్టణ ఇంచార్జ్ ఎమ్మెల్సీ వెంకట్ బాల్మూర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, రవి బాబు, పాల్గొన్నారు. పార్టీ కోసం శ్రమించి కష్టపడి విధేయతగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇందులో భాగంగానే నిజామాబాద్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక కోసం నిజామాబాదు అర్బన్ నియోజకవర్గ విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిజామాబాద్ పట్టణంలోని హరిత హెూటల్ లో నిర్వహించారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘా అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ల తో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాన్ని స్వీకరించారు. అధ్యక్ష పదవి కోరుకునే వారి ద్వారా దరఖాస్తులకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని 14 సంవత్సరాలుగా ఎలాంటి ప్రలోభాలకు, బెదిరింపులకు గాని భయపడకుండా ముందుకు నడిపించిన ప్రస్తుత నుడా ఛైర్మన్ కేశ వేణును ప్రత్యేకంగా అభినందించారు. సంఘటన్ సృజన్ అభియాన్ దేశవ్యాప్త కార్యక్రమం ఇది పార్టీని పటిష్టం చేయడానికి పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికి దేశవ్యాప్తంగా యువత, మహిళలు, అణగారిన వర్గాల గొంతుక వినిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అంతేగాక కాంగ్రెస్ ప్రజల కోసం పోరాడుతుందని చెప్పారు. ఏఐసిసి అబ్జర్వర్ రిజ్వాన్ అర్షద్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం కులం, మతం సంబంధం లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అందరినీ కలుపుకుని పోతుందని ఆయన చెప్పారు. బిజెపి ప్రభుత్వంలో కులమతాలను రెచ్చగొడుతూ ఒక నాలుగు కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతుందని, ఆధాని అంబానీల చేతిలో ప్రభుత్వం నడిపించే రిమోట్ ఉంటుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, పేద ప్రజలకు కావలసింది చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పార్టీని అట్టడుగు స్థాయి నుండి పునర్ నిర్మిస్తున్నామని, అందులో భాగంగానే పట్టణం, జిల్లాలోని ప్రతి నియోజకవర్గం తాలూకా, మునిసిపాలిటీ, మున్సిపల్ వార్డులను సందర్శించి, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో సంప్రదించి, కొత్త స్థానిక నాయకులను నియమిస్తారని తెలిపారు. యువకులు, విద్యావంతులు సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామని, తమ పర్యటన తర్వాత, నియామకాలను ఖరారు చేయడానికి జాతీయ రాష్ట్ర నాయకత్వానికి నివేదికలు సమర్పించబడతాయని తెలిపారు. రాజ్యాంగ విలువలు, రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా ఛైర్మన్ కేశవేణు తో పాటు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బోర్డు సమావేశం రసాభాసతో ముగిసింది

### ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీ గణేష్, సభ్యురాలు నర్మదామల్లికార్జున అసంతృప్తి





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ బోర్డు సమావేశం తీవ్ర ఉద్రిక్తతల మధ్య రసాభాసగా ముగిసింది. బోర్డు అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్యులకు ఒక న్యాయం, పెద్దలకో మరో న్యాయం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. చట్టాలను నిస్పాక్షికంగా అమలు చేయాల్సిన అధికారులు పక్షపాత ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూముల్లో పేదలు ఇళ్లు కట్టినప్పుడు అధికారులు చూడలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు మాత్రం కూల్చివేతలతో పేదలే బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రజాప్రతినిధులు కేవలం సూచనలు మాత్రమే ఇవ్వాలి, నిర్ణయాలు తీసుకునే అధికారం లేదని సీఈఓ వ్యాఖ్యానించడంతో ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహంతో మీటింగ్‌ను వదిలి వెళ్లిపోయారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రక్షణశాఖ మంత్రితో మాట్లాడతానని ఆయన స్పష్టం చేశారు.

**పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయం**

**నర్మదా మల్లికార్జున**

బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున మాట్లాడుతూ, కంటోన్మెంట్‌లో పేదలకు న్యాయం జరగడం లేదని, అధికారుల తీరు పట్ల తాము ఆందోళన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. స్థానికంగా జరిగిన కూల్చివేతలపై అధికారులు ఎలాంటి సమాధానం ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు కూడా అధికారులు స్పందించలేదని ఆమె పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులను అవమానించడం సరికాదు, ఓటు హక్కు విషయాన్ని తెరమీదకు తేవాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు.

**మీటింగ్‌లో చర్చించిన అంశాలపై ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆగ్రహం**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కూడా అధికారుల తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మీటింగ్‌కు సంబంధించిన ఎజెండాను ఒక్క రోజు ముందే ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఐదు రోజుల ముందుగానే వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి ఉంటే మేము మీటింగ్‌కు ఎందుకు రావాలి? అని ప్రశ్నించారు. బోర్డు అధికారుల వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తితో శ్రీ గణేష్ మీటింగ్‌ను బహిష్కరించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించడం తప్పేనా? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మునిపల్లి గ్రామ అభివృద్ధికి రూ 2.29కోట్ల నిధులు మంజూరు







### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### బీసీ 42 శాతం రిజర్వేషన్‌కు బిజెపి, బిఆర్ఎస్ వ్యతిరేకం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం జక్రాన్‌పల్లి మండలంలోని అర్గుల్, మునిపల్లి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా తెలంగాణ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారు, గ్రామ అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్ల 29 లక్షల నిధులను మంజూరు చేశామని తెలిపారు. మునిపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం మొక్కజొన్న కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు రూ.2400గా నిర్ణయించిందని, ఈ కేంద్రాల ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృషి చేశారని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, సోలార్ ప్లాంట్లు, వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా శక్తి క్యాంటీన్ వంటి పథకాల ద్వారా మహిళలకు అండగా ఉంటోందని చెప్పారు.

# సెవెన్ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన అందెల శ్రీరాముడు యాదవ్









**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ కొత్తగూడ చౌరస్తాలో శేఖర్ నూతన సెవెన్ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ సెవెన్ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నిమ్మ అంజి రెడ్డి, కొత్తగూడెం మాజీ సర్పంచ్ సాద మల్లారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు ఎగ్గిడి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, మాజీ ప్రజా ప్రతినిధులు కృష్ణ గౌడ్, మల్లేష్, ఉపాధ్యక్షులు సురసాని భూమి రెడ్డి, సీనియర్ నాయకులు ఇంద్రకంటి రవీందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, బీజేవైఎం నాయకులు అనిల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లం ఐలయ్యను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు మల్లం ఐలయ్య కుమార్తె మేఘన 8వ తరగతి చదువుతూ రోడ్డు దాటుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతు తుది శ్వాస విడిచింది. విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మేఘన మృతి చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేస్తూ మేఘన పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని కోరారు. శోకసముద్రంలో ఉన్న మల్లం ఐలయ్య కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యాన్ని కల్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# బి.సి.ల హక్కుల సాధనకు అందరూ ఐక్యమవ్వాలి

### బి.సి. రిజర్వేషన్ల కోసం అక్టోబర్ 18న తెలంగాణ బంద్

### బంద్‌ను విజయవంతం చేయాలని బీజేపీ అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపు



**అక్షర విజేత ఖమ్మం:-** బి.సి.ల హక్కుల సాధన కోసం జరుగుతున్న అక్టోబర్ 18వ తేదీ 'తెలంగాణ బంద్' కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదని, ఇది ప్రజాస్వామిక పోరాటమని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ఈ బంద్‌ను ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ బంద్‌కు మద్దతు కోరుతూ గురువారం నాడు ఖమ్మంలోని బీజేపీ కార్యాలయంలో పలువురు నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల అక్టోబర్ 18వ తేదీన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బి.సి. సంఘాలు, కుల సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ పార్టీలు, బహుజన సంఘాలు, సామాజిక శక్తుల సహకారంతో బంద్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. "బి.సి.ల పక్షాన బీజేపీ ఎప్పుడూ నిలబడి ఉంది. రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ఈ రాష్ట్ర బంద్‌కు ఖమ్మం జిల్లా ప్రజలు, పార్టీ కార్యకర్తలు, సంఘాలు పూర్తి సహకారం అందించాలని మనవి చేస్తున్నాను," అని నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. బి.సి. సంఘాలు కూడా ఈ బంద్‌ను శాంతియుతంగా, ప్రజాస్వామిక పద్ధతిలో నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. అన్ని వర్గాల ప్రజలు, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు బంద్ విజయవంతానికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, నాయకులు ఆర్ వి ఎస్ యాదవ్, జ్వాలా నరసింహారావు, అల్లిక అంజయ్య, నక్క రవి గౌడ్, రుద్రగాని మాధవ్ గౌడ్, ఆర్ జె సి కృష్ణ, కూరాకుల నాగభూషణం, బొమ్మ రాజేశ్వరరావు, పి వెంకటరమణ, కత్తి నెహ్రూ, మేకల సుగుణ రావు, కొత్తకొండ శ్రీలక్ష్మి, ములకలపల్లి సంగమేశ్వర రావు,పి స్వర్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్కేటింగ్ కు స్మార్ట్ కిడ్జ్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

### చిన్నారి పసుపులేటి వీక్షకు స్కేటింగ్ లో పతకాల పంట.




**అక్షర విజేత ఖమ్మం టౌన్ :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థిని పసుపులేటి వీక్ష జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికై జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేసింది. పాఠశాల చిన్నారి వీక్ష హైదరాబాదులో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2025 రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో రెండు విభాగాలలో పతకాలను సొంతం చేసుకుంది. 400 మీటర్ల రోలర్ స్కేటింగ్ లో సిల్వర్ మెడల్, మరో విభాగం 600 మీటర్ల స్కేటింగ్లో మరో సిల్వర్ మెడల్ ను సాధించి డిసెంబర్ లో జరిగే జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. అదేవిధంగా జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలలో 600 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ ను, 400 మీటర్ల స్కేటింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ ను సాధించింది. పలు విభాగాలలో రోలర్ స్కేటింగ్ లో వరుసగా పతకాల పంట పండించిన చిన్నారి పసుపులేటి వీక్షను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మెడల్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక, సాంప్రదాయ అంశాలలో ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. అందువలన పాఠశాల చిన్నారులు వివిధ జాతీయ,రాష్ట్ర ,జిల్లా స్థాయి పోటీలలో నైపుణ్యాలను ప్రదర్శించి బహుమతులను పొందుతున్నారని తెలిపారు. చిన్నారి పసుపులేటి వీక్ష జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలియజేశారు. పసుపులేటి వీక్ష ను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు అభినందించారు.

# కార్తీక మాసం సందర్భంగా ఖమ్మం ఆర్టీసీ పుణ్యక్షేత్రాలకు బస్సులు ఏర్పాటు



**అక్షర విజేత ఖమ్మం:-** కార్తీక మాసం సందర్భంగా భక్తుల కోరిక మేరకు పుణ్యక్షేత్రాలుకు బస్సులు నడుపుటకు ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ ఆసక్తి చూపారు .దానిలోని భాగంగా ఖమ్మం రీజినల్ మేనేజర్ ఆఫీస్ కార్యాలయం నందు రీజియన్ లో ఉన్న ఏడు డిపో మేనేజర్లు, సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు అలానే కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలైన అన్నవరం మరియు పంచారామాలకు సూపర్ లగ్జరీ, డీలక్స్ మరియు ఎక్స్ప్రెస్ సర్వీసులను కార్తీక మాసంలో ప్రతి ఆదివారం సాయంత్రం 8 గంటలకు జిల్లాలోని అన్ని బస్ స్టేషన్ నుండి బయలుదేరేలా అన్ని ఏర్పాట్లు చేయాలని డిపో మేనేజర్లకు సూపర్వైజర్ కు ఆదేశాలు ఇస్తూ పంచారామాలు మరియు అన్నవరానికి సంబంధించిన పోస్టర్లు రీజనల్ మేనేజర్ కార్యాలయం నందు రీజనల్ మేనేజర్ సరిరామ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య , పర్సనల్ ఆఫీసర్ సంపత్ మరియు అన్ని డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

పంచారామాలు వెళ్ళుటకు
చార్జీలు పెద్దలకు 2300.00
పిల్లలకు 1200.00 రూపాయలు
అన్నవరం వెళ్ళుటకు చార్జీలు
పెద్దలకు 750.00
పిల్లలకు 420.00 రూపాయలు మాత్రమేనని తెలియజేశారు.

# రామకోటి రామరాజు చేస్తున్న రామనామ వ్యాప్తి అమోఘం

### గజ్వేల్ ఏసీపీ నర్సింలు

### శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకం అందుకున్న ఏసీపీ







**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ ఏసీపీ నర్సింలుకి గురువారం రోజు బద్రాచల దేవస్థానం అందించిన శ్రీరామరక్ష స్తోత్ర పారాయణ పుస్తకాన్ని అందజేశారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షులు,భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా ఏసీపీ నర్సింలు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ పోలీస్ డిపార్ట్మెంట్ వారికి శ్రీరామరక్ష స్తోత్రం పుస్తకాలను అందజేసిశారు.అనంతరం వారు మాట్లాడుతూ రామనామం అమోఘం అయినదన్నారు. శ్రీరామరక్ష స్తోత్రం పుస్తకం అందజేయడం సంతోషంగా ఉందన్నారు.రామకోటి రామరాజు నిరంతరం చేస్తున్న శ్రీరామ నామ వ్యాప్తి అమోఘం అని అభినందించారు.

# బీసీ బంద్‌కు దళిత సంఘాల నైతిక మద్దతు



**అక్షర విజేత గజ్వేల్ :** 42% రిజర్వేషన్లపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ అక్టోబర్ 18వ తేదీన రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన బీసీ సంఘాలకు దళిత సంఘాల తరుపున ఎమ్మార్పిఎస్ రాష్ట్ర సినియర్ నాయకులు పొన్నాల కుమార్ మాదిగ,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు లు గురువారం రోజు గజ్వేల్ లో ఏర్పాటు చేసిన సమావేశం నందు నైతిక మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్ మాదిగ మాట్లాడుతూ ఈ బందుకు రాష్ట్రంలోని విద్యాసంస్థలు వ్యాపార వర్గాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి బందును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీల రాష్ట్ర బంద్ ద్వారా బీసీల ఐక్యతను చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని దేశానికి వినిపించడం కోసమే బంద్ చేయాల్సి వస్తుందని బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదన్నారు. డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి మాట్లాడుతూ బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన రిజర్వేషన్లను కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో జరిగే బీసీ ఉద్యమం వ్యక్తుల ప్రయోజనాల కోసం కాదని బీసీ వ్యవస్థకు మేలు జరిగే ఉద్యమం అని,ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ శ్రేణులు కలిసి వచ్చి ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ ను చరిత్రలో కనివిని రీతిలో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బుద్ధి చెప్పేలా బీసీలు ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు రాష్ట్ర బంద్ కు అఖిలపక్ష రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎక్కడికక్కడ బీసీలు జేఏసీలుగా ఏర్పడి బంధను విజయవంతం చేయాలన్నారు.

# మున్సిపాలిటీ మిషన్ భగీరథ వాటర్ పైపులైన్ లీకేజ్ మరమ్మతులు చేయించిన చామకూరి



**అక్షర విజేత ఖమ్మం:-** మమత రోడ్ మరియు వైరా వెళ్లె రోడ్ జంక్షన్ నందు మున్సిపాలిటీ మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజ్ మరియు గేటు వాలు మున్సిపాలిటీ మిషన్ భగీరథ అధికారులతో అధికారులతో మాట్లాడి 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ మరియు ఆ డివిజన్ కార్పొరేటర్లు దగ్గరుండి మరమ్మత్తులు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ రవి, 19 డివిజన్ లైన్మెన్ ప్రభాకర్, ఇరు డివిజన్ ల ఆపరేటర్లు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్లేట్లు లేని వాహనాలకు జరిమానా



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల పరిధిలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేయడం జరిగింది. అని ఇందులో మొత్తం 21 వాహనాలకు నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించి ఇట్టి వాహనాలపై జరిమానా విధించి వారికి నెంబర్ ప్లేట్స్ పెట్టుకోమని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. మరల ఇలాగే నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలపై తిరిగినచో వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని కృష్ణ పోలీస్ ఎస్ ఐ నవీద్ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# దేవరకొండ ఆర్టీసి డిపో మేనేజర్ కు వీడ్కోలు సమావేశం





**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బండ్లగూడ డిపోకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం దేవరకొండ డిపోలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. బదిలీపై వెళ్తున్న డిపో మేనేజర్ రమేష్ బాబును డిపో అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. డిపోలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది అందరి సహకారంతో డిపోను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపినట్లు తెలిపారు. రాఖీ పౌర్ణమి, దసరా, పండుగల సమయంలో ఉత్తమ సేవలు అందించి డిపోకు మంచి పేరు తీసుకొచ్చిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. డిపోను వదిలి వెళుతున్నందుకు బాధగా ఉందన్నారు. మీ అందరి సహాయ సహకారాలు ఎప్పటికీ మరువలేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం ఎఫ్ వెలుగు కృష్ణయ్య వెల్ఫేర్ బోర్డు సభ్యులు సమద్, పాపరాజు, టి ఐ దీప్ లాల్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## 42% రిజర్వేషన్ల కోసం 18న జరుగు

# రాష్ట్ర బందును జయప్రదం చేయండి

### గజ్వేల్ పట్టణంలో సన్నాహక సమావేశం



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ ప్రెస్ క్లబ్ నందు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఏర్పాటు కోసమై గురువారం రోజు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈనెల 18వ తారీఖున బీసీ జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర బందును విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్క బీసీ బిడ్డ కదలి రావాలని అదేవిధంగా మిగతా సమాజం కూడా బందుకు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఆనాడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బలహీన వర్గాలకు కూడా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ అంశాల్లో భవిష్యత్తు ప్రభుత్వాలు రిజర్వేషన్ ద్వారా వారి అభ్యున్నతికి పాల్పడాలని ఆనాడే చెప్పారు. కానీ ఇప్పటికీ బీసీ సమాజం ఇంకా వెనుకబాటుకు వివక్షకు గురి అవుతూనే ఉందని ఆవేదన వెలిబుచ్చడం జరిగింది. ఇప్పటికైనా పార్టీలు చిత్తశుద్ధితో బీసీలకు సముచిత రిజర్వేషన్ వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. నోటిమాట ద్వారా కాకుండా ఒక రాజకీయ ఓటు బ్యాంకుగా చూడకుండా కచ్చితంగా బీసీలకు న్యాయం జరిగే విధంగా ఈ ఐక్యవేదిక భవిష్యత్తు కార్యక్రమాలు తీసుకుంటుందని తెలపడం జరుగుతుంది. కాబట్టి ఇప్పుడు కాకపోతే బీసీ బిడ్డలారా మనకు భవిష్యత్తు ఉండాలని అనుకుంటే ఇప్పుడే ముందడుగు వేయాల్సి ఉంటుంది. కాబట్టి బందులో మన యొక్క సత్తా ఏందో చూపెట్టి మన హక్కును సాధించే విధంగా ప్రయత్నం చేద్దాం .అన్ని పార్టీలు బీసీ రిజర్వేషన్ కు అసెంబ్లీలో తమ సంపూర్ణ మద్దతును తెలియజేసినవి కాబట్టి పార్టీలకతీతంగా ఈ బందును సక్సెస్ చేయగలరని మనవి జై బీసీ జై జై బీసీ. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ కార్ నరసింహారావు, మరికంటి కనకయ్య ముదిరాజ్,గుంటుకు శీను ముదిరాజ్, నాగపురి రమేష్(కుమ్మరి),గడియారం స్వామి చారి,సందబోయిన ఎల్లం,ముత్యాల వితలాచారి,నాగపురి బాబు(కుమ్మరి) బండ్ల స్వామి(మున్నూరుకపు),కుమ్మరి పోచయ్య సుధాకర్(రజక) కొమ్ము నరేష్ యాదవ్ దండే యాదగిరి(పద్మశాలి ),కుమ్మరి యాదగిరి రామ్గారి శ్రీధర్(రజక ),చిక్కుడు ప్రసాద్ ముదిరాజ్,కానుగుల రమణకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**అక్షరవిజేత, దేవరకొండ :** నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలని లక్ష్యంతోనే మోడల్ స్కూల్ లో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు పౌష్టికమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు ఇంగ్లీష్ మీడియంలో కార్పొరేట్ పాఠశాల ధీటుగా ప్రభుత్వ గురుకుల పాఠశాలలు పనిచేస్తున్నాయని అన్నారు ఆర్వో వాటర్ ప్లాంట్ ను సహకరించిన శ్రీను నాయక్ ను శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీపేట నగేష్ ను సన్మానించిన తాజా మాజీ జెడ్పీటీసి పబ్బ మహేష్ గుప్త!

### నంది అవార్డు అందుకున్నందుకు అభినందనలు!!

### మరింత బాధ్యతగా మండలానికి సేవ చేయాలనీ సూచన.!!!





**అక్షర విజేత, శివంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన రిపోర్టర్ రాజీపేట నగేష్ బంగారు నంది అవార్డు అందుకోవడం ఎంతో అభినందనీయమని మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అన్నారు.శివ్వంపేట మండల అక్షర విజేత న్యూస్ పేపర్ విలేకర్ రాజిపేట నాగేష్ ఇటీవలే మాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారకరామారావు కళా ప్రాంగణంలో తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, మరియు ఎమ్మెల్సీ దయాకర్ రావు దంపతుల చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్న శుభ సందర్భంగా గురువారం మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్త శాలువాలతో రాజిపేట నాగేష్ ను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ మండల ప్రజలకు వార్తల పరంగా ఎన్నోరకాలుగా సేవలందిస్తున్న రాజీపేట నాగేష్ ఇలాంటి ఉత్తమ అవార్డు అందుకోవడం సంతోషకరమని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, ప్రతినిత్యం ఎన్నో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎనలేని కృషి చేసిన నగేష్ కు మ్యాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఉత్తమ అవార్డు అందించడం పట్ల సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.నంది అవార్డు రావడమంటేనే మనపై మరింత బాధ్యత పెరిగిందని భావించి ప్రజా సమస్యలు, ప్రజల అవసరాల గురించి మరిన్ని వార్త కథనాలను రాయాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకుని శివ్వంపేట మండలానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ %శ్రీ%కార్యక్రమంలో శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, స్థానిక గ్రామ తాజామాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ రాజి పేట పద్మ వెంకటేశ్వర్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్, గ్రామ బిరాస అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, మరియు పబ్బా మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు..

# పీ ఆర్ సీ నీ వెంటనే అమలు చేయాలి

### టీ పి టీ ఎఫ్ డిమాండ్



**అక్షర విజేత :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలకేంద్రంలోని పాఠశాలలనుగురువారం సందర్శించి సమస్యల సేకరణ మరియు సభ్యత్వ కార్యక్రమాన్ని టీ పిటీఎఫ్ జగదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి డి రాజయ్య మాట్లాడుతూ జూలై 2023 నుండి రావాల్సిన పిఆర్ సి ని వెంటనే అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు చేసిన హామీలను నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఉపాధ్యాయులకు ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. మోడల్ స్కూల్ లో పనిచేసే సమగ్ర శిక్షలో పనిచేసే తాత్కాలిక బోధకుల వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సీపీఎస్ ప్రాన్ అకౌంట్ 2013 నుండి లెక్కించాలని, 010వేతనాలు వర్తింపజేయాలనీ కేజీబివి టీచర్స్ ని రెగ్యులరైజ్ చేయాలని మధ్యాహ్న భోజన బిల్లులు మరియు కార్మికుల యొక్క పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే పారిశుద్ధ కార్మికుల వేతనాలు ఏడు నెలల నుండి పెండింగ్లో ఉన్నాయి ,వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలంలో ప్రభుత్వము ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జగదేపూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్తయ్య,పోచయ్య, గజ్వేల్ జోన్ కన్వీనర్ జే శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ ఎన్ శంకర్,మండల బాధ్యులు భాస్కర్ జలంధర్ రెడ్డి శ్రీధర్,నాగరాజు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి మొబైల్ ఫిష్ వ్యాన్ ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ఇందిరా మహిళా శక్తి పథకంలో మొబైల్ ఫిష్ వ్యాన్ ను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ప్రారంభించారు. గురువారం నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద జిల్లా ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్మిట్ చేసి, దుబ్బాక గంగమని పేరును డీఆర్ డీఓ ద్వారా పంపించిందని తెలిపారు. ఈసందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. సంచార చేపల విక్రయ వాహనం రూ.6 లక్షల సబ్సిడీతో, 4 శాతం వడ్డీతో సంఘం నుండి రుణం అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. వివిధ రకాల చేపల ఆధారంగా స్నాక్స్ ఐటమ్స్ తయారీపై శిక్షణ కూడా ఇవ్వబడిందని చెప్పారు. చేపల ఆధారిత ఉత్పత్తుల విక్రయం ద్వారా మహిళలకు స్థిరమైన జీవనోపాధి లభిస్తుందని అన్నారు. చేపలు తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య సంపద పథకం ద్వారా మత్సకారుల కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, కాంగ్రెస్ నాయకులు రమేష్, శ్రీనివాస్, కుమార్ రెడ్డి, డీఆర్డీఏ సిబ్బంది, ఇందిరా మహిళా శక్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు ఏకరూప యూనిఫామ్స్ అందించిన ప్రముఖ సంఘ సేవకులు !

### తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త!!





**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల114మంది విద్యార్థిని,విద్యార్థులు ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, వారి సొంత నిధుల నుండి ఏకరూప యూనిఫామ్స్ (దుస్తులు)అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పబ్బా మహేష్ గుప్త కు కళాశాల ప్రిన్సిపల్ శైలజ విన్నపు మేరకు కళాశాలకు డెస్కు ల్యాప్టాప్ త్వరలో అందిస్తానని తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటదని తాజా మాజీజడ్పిటిసి ప బ్బా మహేష్ గుప్తా అన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని జిల్లాలో మంచి ర్యాంకులు తీసుకురావాలని కోరారు .శివంపేట కళాశాలకు పేరు వచ్చేలా కళాశాల అధ్యాపకులకు విద్యార్థులకు కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు సూచించారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులురాజా రమణగౌడ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,స్థానిక సర్పంచ్ తాజా మాజీ పత్రాలశ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగళ్ల లక్ష్మీ నరసయ్య పిఏ సి ఎస్ డైరెక్టర్,పాపమొల్ల యాదగౌడ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచులు, కొంతన్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మగ్దుం పూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్,దంతన్ పల్లి,మాజీ సర్పంచ్, దుర్గేష్,తాజా మాజీ వార్డ్ సభ్యులు, బాసంపల్లి పోచగౌడ్ వంజరి కొండల్,కొవ్వూరి వెంకటేష్, ముయ్యడిసింహం,కమలయ్య గారి లక్ష్మీనారాయణ,పంబాల సంతోష్,అలాగే బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ,నాగేశ్వరరావు బాసంపల్లి రామాగౌడ్ , త్రినేష్ గౌడ్ రవినాయక్ నవీన్ అశోక్,అరిగే ముత్యాలు పి ఎం జి యువసేన సభ్యులు కళాశాల సిబ్బంది కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన అతిథులను కళాశాల తరుపున సన్మానించారు.

# పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ

### పోలీస్ కమిషనర్ ఎస్.యం. విజయ్ కుమార్





**అక్షర విజేత గజ్వేల్ :** పోలీస్ కమిషనర్ ఎస్.యం. విజయ్ కుమార్, ఐపీఎస్ బుధవారం రోజు గజ్వేల్ ఏసిపి ఆఫీస్,గజ్వేల్ ట్రాఫిక్,గజ్వేల్ పట్టణ పోలీస్ స్టేషన్, గౌరారం, ములుగు, మర్కూక్ జగదేవపూర్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రతి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది ఒక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎస్.యం. విజయ్ కుమార్, మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని. ప్రతి శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి రహిత జిల్లాకు కృషి చేయాలని తెలిపారు. చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. మైనర్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్,రాంగ్ సైడ్ డ్రైవింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు. అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు.గ్రామాలకు సంబంధించిన విపిఓలు రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలి.బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి.ఇసుక,జూదం,పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నరసింహులు,గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్,గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐలు కరుణాకర్ రెడ్డి,విజయ్ కుమార్,దామోదర్, కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతిభద్రతల కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి

### పోలీస్ కమిషనర్ వెల్లడి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సమాజంలో ప్రజల శాంతిభద్రతలే ముఖ్యమని అందుకోసం ప్రభుత్వం పోలీసు యంత్రాంగం పనిచేస్తోందని ప్రజలు సామాజిక బాధ్యతగా తమవంతు సహకారం అందించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య కోరారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరంగా చర్యలు తప్పవని సిపి హెచ్చరించారు. ప్రజల శాంతియుత జీవనానికి భంగం కలిగించేవిధంగా వ్యవహరించే వారు ఎవరినైనా చట్ట ప్రకారం తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా నగరంలోగాని, పట్టణ తదితర ప్రాంతాల్లో ఎవరైనా సమాజ విరోధ కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారి సమాచారం పోలీసులకు అందించాలని ప్రజలు తమవంతు బాధ్యతగా వ్యవహరించాలని సిపి కోరారు. సామాజిక పరంగా పండగలు, సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా ఎవరైనా విద్రోహ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని సిపి హెచ్చరించారు. ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ప్రజలు తమ తమ మతపరమైన కార్యకలాపాలు చేపట్టరాదని, జన సంచార ప్రదేశాల్లో నివాసాల ప్రాంతాల్లో అధిక సౌండ్ తో లౌడ్ స్పీకర్లు పెట్టరాదని, అలాగే విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ నుండి ముందుగా అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా ఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధించడం జరిగిందని, ఎద్దైనా పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి. ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి. జేలు. సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమిషనరేటు పరిధిలో నిషేధించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ గారి అనుమతి తీసుకోవాలని సార్వజనిక ప్రదేశాల్లో మాల్స్, సినిమా ధియేటర్స్, హెూటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలని తెలిపారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ, అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయాలనికోరారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిపి కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు, పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయని సిపి తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలపారు. శాంతిభద్రతల కోసం ప్రజలు తమవంతు సహకారం అందించాలని సిపి కోరారు.

# నిజామాబాద్ జిల్లాలో దొంగతనం . . . జగిత్యాల జిల్లాలో అమ్మకాలు







### దొంగల ముఠాలో ఇద్దరి అరెస్టు

### 12 వాహనాలు స్వాధీనం

### పరారీలో కీలక సూత్రదారి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల్ జిల్లాలో వాహనాలు దొంగతనాలు చేసి ఫేక్ నంబర్ ప్లేట్లతో జగిత్యాల్ జిల్లాలో అమ్మకాలు చేసే ముఠాలో ఇద్దరు సభ్యులను సీసీఎస్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి వాహనాలను స్వాధీనం చేసుకోగా కీలక సూత్రదారులైన ముగ్గురి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. తీగ లాగితే డొంక కదిలినట్లు ఇటీవల జగిత్యాల జిల్లాలో ఒక ఆటోకు స్థానిక పోలీసులు ఫైన్ వేశారు. అయితే ఫైన్ మాత్రం కామారెడ్డి జిల్లా వాసికి వచ్చింది. సదరు ఆటో యజమాని తాను ఎన్నడు జగిత్యాల్ జిల్లాలో తిరిగింది లేదు, తాను ఎలా ఫైన్ కట్టేదని పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య సీసీఎస్ టీం ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించారు. సీపీ ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ కత్రోజు నాగేంద్రచారి, సిఐలు సాయినాథ్, సురేష్, ఎస్సై గోవింద్, సిబ్బంది ఆధ్వర్యంలో కేసును చేదించినట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. గురువారం నిజామాబాద్ సీసీఎస్ ఏసీపీ కార్యాలయంలో పోలీసు కమిషనర్ సాయిచైతన్య విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సీసీఎస్ టీం ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఆటోనగర్ కు చెందిన ఆటో డ్రైవర్ షేక్ ఫాజిల్, ఆటో నగర్ కు చెందిన ఎలక్ట్రిషియన్ గా పని చేసే మహ్మద్ నవాజ్ లను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా నిజామాబాద్ నగరంలోని ఆటోనగర్ కు చెందిన షేక్ అలీ, ఆలీంలతో పాటు పీఎంపీ వైద్యుడిగా పని చేస్తున్న ఆటోనగర్ కు చెందిన మహ్మద్ వాహిద్ పాషాలతో కలిసి నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, ముథోల్ జిల్లాలో ఆటోలో, బైక్ లు దొంగతనాలకు పాల్పడినట్లు షేక్ ఫాజిల్, మహ్మద్ నవాజ్ లు సీసీఎస్ పోలీసుల విచారణలో ఒప్పుకున్నారు. వారిచ్చిన సమాచారంతో వాటిని అమ్మిన జగిత్యాల్ జిల్లాలో, కోరుట్లలో 9 ఆటోలో, మూడు మోటార్ సైకిళ్ళను రికవరి చేశారు. ఇందులో ఫాజిల్,నవాజ్ లను అరెస్టు చేయగా షేక్ అలీ, ఆలీం,మహ్మద్ వాహిద్ లు పరారీలో ఉన్నారని తెలిపారు. సంబంధిత ఆటోలో, బైక్ లను కొనుగోలు చేసిన జగిత్యాల్ జిల్లా కోరుట్ల మండలం బెండపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ ఇమ్రాన్, మహ్మద్ ఇలియాస్ ల ద్వారా వాహనాలను రికవరి చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 4 ఆటోలో,3 మోటార్ సైకిళ్ళ అడ్రస్ లు లభించాయని వాటిని ఆయా పోలీస్ స్టేషన్ లకు అప్పగిస్తామని సీసీఎస్ ఏసీపీ తెలిపారు. పరారీలో ఉన్న ముగ్గురి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధానంగా దొంగతనాలు చేసిన వాహనాలను ఫేక్ నంబర్లతో విక్రయించి సొమ్ము చేసుకుంటున్న మూఠాను పట్టుకోవడంలో సీసీఎస్ టీం పని తీరును నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో సీసీఎస్ ఏసీపీ నాగేంద్రచారి, సిఐలు సాయినాథ్, సురేష్, ఎస్సై నారాయణ, కానిస్టేబుళ్ళు ఉన్నారు.

# ముజ్రా పార్టీని భగ్నం చేసిన పోలీసులు

### లింగంపల్లి సప్తగిరి ఫాంహౌస్ గుట్టుచప్పుడు కాకుండా ముజ్రా పార్టీ.

### 2 లక్షల 45వేల ముప్పై రూపాయలు నగదు స్వాధీనం.

### పోలీసుల అదుపులో 25మంది యువతి, యువకులు.

### మద్యం బాటిళ్లు, 11 కార్లు, 25 మొబైల్స్ స్వాధీనం.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** నగర శివరులోని సప్తగిరి ఫాంహౌస్ లో గుట్టు చప్పుడు కాకుండా ముజ్రా పార్టీని నిర్వహిస్తునట్లు పక్క సమాచారంతో పోలీసులు దాడి నిర్వహించిన ఘటనలో 25 మంది యువతతి, యువకులను అదుపులోకి తీసుకోని వారి నుంచి రూ.2లక్షల 45 వేల 30 రూపాయలు, 11 కార్లను స్వాధీనం చేసుకున్న ఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లింగంపల్లి గ్రామంలో బుధవారం రాత్రి కిట్టిపార్టీ పేరుతో సప్తగిరి అనే ఫాంహౌస్ లో గుట్టు చప్పుడు కాకుండా ముజ్రా పార్టీ (యువతలతో అశ్లీల నృత్యాలు)ని నిర్వహిస్తున్నారు. ఈ పార్టీకి నగరం నుంచి 25మంది 8 మంది యువతలు, 17 మంది యువకులు పాల్గొన్నరు. రేవ్ పార్టీ లో దొరికిన ప్రముఖులు 8 మంది మహారాష్ట్ర కు చెందిన మహిళలతో అశ్లీల నృత్యాలు చేస్తుండగా పోలీసులకు దొరికిన ప్రముఖులు, ప్రముఖ బీఆర్ఎస్ రాజకీయ నాయకులు ఉండడం విశేషం. వారి వివరాలు...

1. రుద్రశెట్టి సప్తగిరి
2. అనీల సురేష్ కుమార్
3. పోరండ్ల మధుకర్
4. రెడ్డి వెంకటేశ్వర రెడ్డి
5. రాంపురం రాజేష్ గౌడ్
6. కుండేటి విజయ్ శేఖర్ నాయుడు
7. ఇమ్మిడిశెట్టి హరికృష్ణ
8. వల్లము రవీంద్ర సాయి కుమార్
9. పురం సాయి కృష్ణ
10. పాపేర్తి రాజ్ కుమార్
11. మూల మధు గౌడ్ ( మాజీ కార్పొరేటర్, ముకేశ్ గౌడ్ తమ్ముడు)
12. కొమ్మన సతీష్ కృష్ణ
13. నుగురు ప్రశాంత్
14. గట్టేవార్ సునీల్
15. బండారు రమేష్
16. ప్రతాప్ గోపాల్
17. కడబోయిన బ్రాహ్మ
18. జనంపేట్ బెక్కం గోపాల కృష్ణ
19. రంగు శ్యామ్
20. వెళమకన్ని లక్ష్మి నర్సింహా భరద్వాజ్
21. పొగులకొండ ప్రవీణ్ గౌడ్
22. బావనక శ్రీశైలం
23. డినవాహి శ్రీనివాస్ సుబ్రహ్మణ్య తేజ
24. విజయ్ దిలికర్
25. చందంపేట ఆనంద్ కుమార్ (నాంపల్లి బీఆర్ ఎస్ కంటేస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి) పక్క సమాచారంతో ఎస్ఐ నాగేశ్వర్ రావు బృందంతో ముజ్రా పార్టీపై దాడి చేయగా, 8మంది యువతలను, 17మంది యువకులను పోలీసులకు అదుపులోకి తీసుకోని వారి నుంచి 2లక్షల 45వేల ముప్పై రూపాయలను, 11 కార్లు, 25మొబైల్స్, మూడు ఫుల్ బాటిల్స్, 18 బీర్ బాటిల్స్, 3 బ్రీజర్స్ ను స్వాధీనం చేసుకొని పట్టుబడిన వారిని మంచాల పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ జరిగే బందుకు జిల్లా వ్యాపార విద్య సంస్థలు సహకరించాలి



### తెలంగాణజనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చిపార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బందుకు జిల్లా వ్యాప్తంగా వాణిజ్య వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు హెూటల్లు సహకరించాలని పలు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. బంద్ విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు స్థానిక మహావీర్ హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జన సమితి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన తరగతుల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును పార్లమెంట్లో వెంటనే చట్టం చేయాలని వారు ముక్తకంఠంతో కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ అధ్యక్షత వహించగా తెలంగాణజనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్,. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందాడి డేవిడ్ కుమార్,బీసీ సంక్షేమ సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంత సత్నారాయణ పిళ్ళై,మాదిగాఉద్యోగ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతలపాటి శ్రీరాములు, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల మదు, సిపిఐ యం జిల్లా నాయకులు మట్టిపల్లి సైదులు, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకన్న,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య , బి సి సమితి అధ్యక్షుడు చలమల నరసింహ బి సి సంఘం జిల్లా అధ్యక్షులు పొంగోటి రంగ,జనసేవ సమితి అధ్యక్షుడు జనార్ధన్, యాదగిరిరావ్, సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ భద్రయ్యా,నార బోయిన కిరణ్, వెంకట్ యాదవ్,బాశపంగుసునీల్,, బచ్చలికూరీ గోపి,వెనురాజ్, నిద్ర సంపత్,బొమ్మగాని వినయగౌడ్, పుల్లూరి సింహాద్రి ,భరత్ దండి ప్రవీణ్,రాజు,కుంచం వెంకట్, తదితరులుపాల్గొన్నారు.

# బోర్డు మీటింగ్ లో మీడియా పై దాడి పట్టించుకోని అధికారులు..







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. మన తెలంగాణ దినపత్రిక ఫోటోగ్రాఫర్ యాదగిరి బోర్డు మీటింగ్‌లో ఫోటోలు తీస్తున్న సమయంలో సీఈఓ పీఏ తనను మీటింగ్ నుండి బయటకు పంపించాడు. ముందుకు అధికారులు సమావేశం కొనసాగుతున్న సందర్భంలో పీఏ ఫోటో గ్రాఫర్ పై చేయి వేసి తోసుకుంటూ వెల్లిపోవాలని పంపిచాడు. ఎవ్వరు ఫోటోలు త్రీయవద్దని తెలిపారు. ఎందుకు వెల్లాలని ప్రశ్నించగా బోర్డు సీఈఓ,స్థానిక అధికారులు దేవేందర్, మహేందర్, ఫనికుమార్, ఉమా శంకర్ లు చెప్పిట్లు ఆ పీఏ స్పష్టం చేశారు.ఇదే విషయం పై సీఈఓ ను కలిసి వివరణ కోరగా ఎటువంటి సమాధానం రాలేదు. కేవలం స్థానిక అధికారులే ఇలా వ్యవహరించారని ఆయన స్పష్టం చేశారు. అంటే బోర్డులో సీఈఓ పేరు చెప్పి అధికారులు రాజ్యమే లుతున్నారని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. ఇలా బోర్డునే ఓ అధికార వర్గం చెప్పుచేతల్లో పెట్టుకుని అన్నితామైనట్లు హవా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ అధికారుల తీరుకుచెక్ పెట్టకపోతే బోర్డు సర్వనాశనం కావడం ఖాయం..

# బంద్ కు సిపిఐ మద్దతు...




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిది :** బీసీ రిజర్వేషన్ల సాధన వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ జేఏసీ బంద్ ఫర్ జస్టిస్ పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సిపిఐ పట్టణ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది ఈ బంద్ లో ప్రత్యక్షంగా పాల్గొంటామని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ధర్మ బిక్ష%శీ% భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధన తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమముగా ముందుకు సాగాలన్నారు. బిసి బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిఫై చేయవచ్చునని తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు, మంత్రులు కేంద్రపై ఒత్తిడి తేవటాని ఎలాంటి ప్రయత్నం చేయలేదని ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండటం వల్లనే రిజర్వేషన్ అమలు కాని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో కేంద్రంలో బిజెపిని భూస్థాపితం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ నాయకులు ఎడెల్లి శ్రీకాంత్, దశ గాని హేమలత, ఐతరాజు లింగయ్య, పల్స రాజు, తదితరులు పాల్గొన్నారు.

# 18న బీసి లకు 42% రిజర్వేషన్ కల్పించాలని జరుగు బంద్ ను జయప్రదం చెయ్యండి



బిసి కుల సంఘాల సన్నహక సమావేశంలో అభివాదం చేస్తున్న బీసీ కుల నాయకులు.

**అక్షర విజేత ఖమ్మం:-** బి.సి.కులాల ఐక్య వేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో పెరుగు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సన్నాహాక సమావేశం లో బిసి నాయకులు మాట్లాడుతూ బీసీలకు మేమెంతో మాకంత వాటాను రాజకీయ , విద్యా , ఉద్యోగ , ఉపాధిలలో 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని , ఈ 42% రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో పై హైకోర్టు స్టే విధించిన అందుకుగాను నిరసనగా ఈ నెల 18వ తారీఖున జరగబోయే రాష్ట్రవ్యాప్త బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఆత్మగౌరానికి నిదర్శనం ఈ బందు అన్నారు . 9వ షెడ్యూల్లో చేర్చి చట్టసభలో స్థానిక సంస్థల రిజర్వేషన్ లో అమలు చేసి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆర్ జె సి కృష్ణ , బొమ్మ రాజేశ్వరరావు , అల్లిక వెంకటేశ్వర్లు , మేకల సుగుణ రావు , కత్తి నెహ్రూ , బి తిరుమలరావు , పేళ్లురి విజయకుమార్ , కోడి లింగయ్య , సలాం , హనుమంతరావు , నరసయ్య , ఎర్ర శ్రీనివాస్ , వడ్డబోయిన బాబు , దుంపటి నగేష్ , శ్రీనివాసు , యాదల నాగేశ్వరావు ప్రభాకర్ చారి , బొల్లిని నాగరాజు జగదీష్ , దరిపల్లి వీరబాబు జి నరేందర్ రామకృష్ణ తాటి వెంకటేశ్వర్లు మట్టిపల్లి హనుమంతరావు సుంకర్ల శ్రీనివాస్ , పిట్టల నాగేశ్వరావు , రావుల హనుమంతరావు టీవీ రాజు చల్లా అనుమంతు సద్దాం భారీ మల్సూరు రాంబాబు లక్ష్మణ్ రవి షకీన , కొల్లి బలం గీత , బీఎస్పీ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# మాక్లూర్ పాఠశాలకు రూ. కోటి విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే బిగాల



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. కోటి విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం ఆయన తన సోదరుడు బిగాల మహేష్ తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి వచ్చి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డికి కోటి రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ పాల్గొన్నారు.

# అంకుషాపూర్ లో ఎమ్మెల్సీ దండే విఠల్ పర్యటన



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం అంకుషాపూర్లో గురువారం ఎమ్మెల్సీ దండే విఠల్ పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీలు ఠాక్రే కమలాబాయి, లక్ష్మణ్ నాయక్ తో పాటు పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామస్తులు వాగుపై వంతెన, తాత్కాలిక మార్గం, సి. ఆర్. నగర్-ఎస్. కాలనీల్లో తాగునీటి సమస్యల పరిష్కారం కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్సీ, అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అక్టోబర్ 18న రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంఘాలు పిలుపు....







**అక్షర విజేత దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని తాటికోల్ ఎక్స్ రోడ్డు నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు 500 మంది బీసీ సభ్యులతో భారీ ర్యాలీ తాటి కోల్ ఎక్స్ రోడ్డు నుంచి భారీ ర్యాలీ నిర్వహించి కోర్టు వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈ నెల 18న జరగబోయే రాష్ట్ర బందును స్వచ్ఛందంగా అందరూ జయప్రదం చేయాలని కోరారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన తరువాతే ఎలక్షన్స్ జరపాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన నిరసనలు చేపట్టడానికి కూడా వెనుకాడబోమని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి అయినా రిజర్వేషన్ సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల ఆర్మీ శ్రీను, రెడ్డి కోటేశ్వరరావు, ఎండి అబ్దుల్ కలామ్ , పత్లవత్ లక్ష్మణ్ నాయక్, లావుడి బాషా చౌహన్, డి.శాంసన్, రెడ్డి యాదయ్య, బి. శివ గౌడ్, పి. కృష్ణమా చారి , శ్రీనివాస చారి , భానుచందర్ గౌడ్, కృష్ణ ప్రసాద్, వెంకటేశం , మోర వెంకట్ యాదవ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి అలవాటైన వ్యక్తి మృతి

### గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన రవీంద్ర గౌడ్ (36) అనే వ్యక్తి మద్యానికి అలవాటు పడి చనిపోయిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై నరేష్ కుమార్ వివరాల ప్రకారం రవీంద్ర గౌడ్ భార్య భాగ్యలక్ష్మి వీరికి ఇద్దరు అమ్మాయిలు సంతానం కలరు ఇదిలా ఉండగా భర్త రవీంద్ర గౌడ్ గత పది సంవత్సరాల నుండి మద్యానికి అలవాటు పడడంతో గురువారం తన భర్త రవీంద్ర గౌడ్ గోపాల్పేట నుండి ఎదుట్ల పోయే రోడ్డులో రోడ్డు పక్కన బోర్లపడి చనిపోవడం జరిగింది అని ఫిర్యాదు చేయగా కేస్ చేసి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించడం మైనదని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు

## పట్టుపురుగుల కేంద్రాన్ని పరిశీలించిన డిడి ఓ ముత్యాలు



**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో పట్టుపురుగుల పెంపకం సాగు విధానాన్ని సెరికల్చర్ డి డి ఓ ముత్యాలు తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు గురువారం పరిశీలించారు. చొప్పకట్ల పాలెం గ్రామానికి చెందిన బొగ్గులశ్రీనివాసరెడ్డి అనే రైతు రెండు ఎకరాల విస్తీర్ణంలో పట్టుపురుగుల సాగు చేపట్టారు. సాగు విధానం గూర్చి డిడిఓ రైతు శ్రీనివాసరెడ్డిని పలు ప్రశ్నలు వేశారు. ఈ మండలం పరిసర ప్రాంతాలలో పట్టు సాగుకు అనుకూలమైన వాతావరణం ఎలా ఉంటుంది,దానిపై ఎలాంటి మెలకువలు తీసుకుంటున్నారు అని తదితర అంశాలను గూర్చి ప్రశ్నించారు. అనంతరం నరసింహారావు మాట్లాడుతూ రైతులకు అందవలసిన సబ్సిడీ వెంటనే అదే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

## బీసి లకు 42% రిజర్వేషన్ కల్పించాలని జరుగు బంద్ ను జయప్రదం చెయ్యండి

### బిసి కుల సంఘాల సన్నహక సమావేశంలో అభివాదం చేస్తున్న బీసీ కుల నాయకులు.



**అక్షర విజేత ఖమ్మం:-** బి.సి.కులాల ఐక్య వేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో పెరుగు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశం లో బిసి నాయకులు మాట్లాడుతూ బీసీలకు మేమెంతో మాకంత వాటాను రాజకీయ , విద్యా , ఉద్యోగ , ఉపాధిలలో 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని , ఈ 42% రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో పై హైకోర్టు స్టే విధించిన అందుకుగాను నిరసనగా ఈ నెల 18వ తారీఖున జరగబోయే రాష్ట్రవ్యాప్త బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఆత్మగౌరానికి నిదర్శనం ఈ బందు అన్నారు . 9వ షెడ్యూల్లో చేర్చి చట్టసభలో స్థానిక సంస్థల రిజర్వేషన్ లో అమలు చేసి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆర్ జె సి కృష్ణ , బొమ్మ రాజేశ్వరరావు , అల్లిక వెంకటేశ్వర్లు , మేకల సుగుణ రావు , కత్తి నెహ్రూ , బి తిరుమలరావు , పేల్లూరి విజయకుమార్ , కోడి లింగయ్య , సలాం , హనుమంతరావు , నరసయ్య , ఎర్ర శ్రీనివాస్ , వడ్డబోయిన బాబు , దుంపటి నగేష్ , శ్రీనివాసు , యాదల నాగేశ్వరావు ప్రభాకర్ చారి , బొల్లిని నాగరాజు జగదీష్ , దరిపల్లి వీరబాబు జి నరేందర్ రామకృష్ణ తాటి వెంకటేశ్వర్లు మట్టిపల్లి హనుమంతరావు సుంకర్ల శ్రీనివాస్ , పిట్టల నాగేశ్వరావు , రావుల హనుమంతరావు టీవీ రాజు చల్లా అనుమంతు సద్దాం భారీ మల్సూరు రాంబాబు లక్ష్మణ్ రవి షకీన , కొల్లి బలం గీత , బీఎస్పీ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు .

# బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీలోకి వచ్చిన మైనార్టీ సోదరులను ఎప్పటికీ మర్చిపోం

### అధికారంలో లేదని పార్టీ వీడిన వారు గాడిదలతో సమానం

### బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** టిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా, కష్ట సమయంలో తాము ఉన్నామంటూ 30వ డివిజన్ కు చెందిన మైనార్టీ నాయకులు మతిన్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది మైనార్టీ యువకులు సుమారు 200 మంది మైనార్టీ యువకులు మాజీ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలో లేకున్నా కష్టకాలంలో తామున్నామంటూ పార్టీకి అండగా నిలిచిన మైనార్టీ నాయకులను పార్టీ ఎప్పటికీ మర్చిపోదని ఆయన అన్నారు. పదేళ్లపాటు పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పార్టీ వెంట నడిచిన వారు అధికార దాహంతో ఇతర పార్టీలో చేరిన వారు తన దృష్టిలో గాడిదలతో సమానమని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అర్బన్ నియోజకవర్గం స్వర్ణ భూమిని తలపించిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడ్డదని ఆయన విమర్శించారు. స్థానిక అర్బన్ బిజెపి ఎమ్మెల్యే తన చేతిలో ఏమీ లేదని రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తేనే తాను ఏమైనా చేయొచ్చని చేతులెత్తేసారని, ఇక అర్బన్ నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ బడా నేతలుగా చెప్పుకునే నేతలు తమ స్వలాభం కోసం అధికారాల కోసం నామినేటెడ్ పోస్టుల పోస్టులు పెట్టారే కానీ ప్రజలకు ఏం అవసరమో అవి చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎవరికి తాగడానికి కనీసం నీరు కూడా సరైన సమయంలో అందివ్వని దౌర్భాగ్యమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇక తన హయాంలో నగరం మొత్తం వీధి దీపాలతో వెలిగేవని ఇప్పుడు వీధి దీపాలు ఒక ప్రాంతంలో వస్తే మరో ప్రాంతంలో రాని పరిస్థితి నెలకొందని ఆయన విమర్శించారు. ఇప్పుడు ఏమీ ఎన్నికలు లేకున్నా గాని పార్టీలోకి వచ్చిన వారిని పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. పార్టీలో నూతనంగా వచ్చిన వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ కార్పొరేటర్ పార్టీ సీనియర్ నాయకులు దండు శేఖర్, మాజీ నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టుపురుగుల కేంద్రాన్ని పరిశీలించిన డిడి ఓ ముత్యాలు



**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో పట్టుపురుగుల పెంపకం సాగు విధానాన్ని సెరికల్చర్ డి డి ఓ ముత్యాలు తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు గురువారం పరిశీలించారు. చొప్పకట్ల పాలెం గ్రామానికి చెందిన బొగ్గులశ్రీనివాసరెడ్డి అనే రైతు రెండు ఎకరాల విస్తీర్ణంలో పట్టుపురుగుల సాగు చేపట్టారు. సాగు విధానం గూర్చి డిడిఓ రైతు శ్రీనివాసరెడ్డిని పలు ప్రశ్నలు వేశారు. ఈ మండలం పరిసర ప్రాంతాలలో పట్టు సాగుకు అనుకూలమైన వాతావరణం ఎలా ఉంటుంది,దానిపై ఎలాంటి మెలకువలు తీసుకుంటున్నారు అని తదితర అంశాలను గూర్చి ప్రశ్నించారు. అనంతరం నరసింహారావు మాట్లాడుతూ రైతులకు అందవలసిన సబ్సిడీ వెంటనే అదే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

## శివాని డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం






**అక్షర విజేత, హనుమకొండ :** శివాని డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చే నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనవారు కాకతీయ యూనివర్సిటీ జువాలజీ విభాగం ఆచార్యులు, డీన్ స్టూడెంట్ అఫిర్ కాకతీయ యూనివర్సిటీ డ్రా ఇస్తారి, కాకతీయ యూనివర్సిటీ స్పోర్స్ బోర్డ్ సెక్రటరీ జువాలజీవి భాగం ఆచార్యులు వెంకయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డ్రా నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ తో సమాజంలో ఒక భాగం కావాలన్నారు, సేవా దృక్ప దాన్ని అలవర్చుకోవాలన్నారు. సాటివారికి సేవ చేయాలన్న సంకల్పం కలిగి ఉండాలని అన్నారు. కళాశాల చైర్మన్ మరియు డైరెక్టర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా వ్యక్తిత్వం నిర్మాణం, సమాజం పట్ల అవగాహన, భవిష్యత్తుకు బాటలు ఏర్పాటు చేసుకోవచ్చుని చక్కటి పౌరులుగా మారతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అతిథులతో పాటు కళాశాల చైర్మన్ సెక్రటరీ తాళ్లపల్లి స్వామి గౌడ్,కళాశాల డైరెక్టర్ వడ్డే సురేష్, ప్రిన్సిపాల్ సంజీవ్, ఇతర డైరెక్టర్లు, ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీనివాస్, రమేష్, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలెంటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు..

## 42శాతం బిసి రిజర్వేషన్ కోసం ఈ నెల 18న జరిగే రాష్ట్ర బంద్ ను విజయవంతం చేద్దాం

### ఎం. డేవిడ్ కుమార్ సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) యిచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ పూర్తిస్థాయి మద్దతు ప్రకటిస్తున్నది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ మాట్లాడుతూ, 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెం.9 ని హైకోర్టు కొట్టి వేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బిసి జెఎసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో యీ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలనే డిమాండ్తో 18న రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చింది. న్యాయసమ్మతమైన ఈ బంద్ పిలుపుకు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, అన్నింటికన్నీ పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని మా పార్టీ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కోరుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయమైన డిమాండ్ని రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి, రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మా పార్టీ కోరుతున్నది రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినా, యిటు రాష్ట్ర గవర్నర్ కానీ, అటు కేంద్ర ప్రభుత్వం గానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బిసి ప్రజానీకం నేడు భావిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలూ, సంస్థలూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం సాగే రాష్ట్ర బంద్ లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసి లకు 42% రిజర్వేషన్ కల్పించాలని జరుగు బంద్ ను జయప్రదం చెయ్యండి

### బిసి కుల సంఘాల సన్నహక సమావేశంలో అభివాదం చేస్తున్న బీసీ కుల నాయకులు.



**అక్షర విజేత ఖమ్మం:-** బి.సి.కులాల ఐక్య వేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో పెరుగు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశం లో బిసి నాయకులు మాట్లాడుతూ బీసీలకు మేమెంతో మాకంత వాటాను రాజకీయ , విద్యా , ఉద్యోగ , ఉపాధిలలో 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని , ఈ 42% రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో పై హైకోర్టు స్టే విధించిన అందుకుగాను నిరసనగా ఈ నెల 18వ తారీఖున జరగబోయే రాష్ట్రవ్యాప్త బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఆత్మగౌరానికి నిదర్శనం ఈ బందు అన్నారు . 9వ షెడ్యూల్లో చేర్చి చట్టసభలో స్థానిక సంస్థల రిజర్వేషన్ లో అమలు చేసి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆర్ జె సి కృష్ణ , బొమ్మ రాజేశ్వరరావు , అల్లిక వెంకటేశ్వర్లు , మేకల సుగుణ రావు , కత్తి నెహ్రూ , బి తిరుమలరావు , పేల్లూరి విజయకుమార్ , కోడి లింగయ్య , సలాం , హనుమంతరావు , నరసయ్య , ఎర్ర శ్రీనివాస్ , వడ్డబోయిన బాబు , దుంపటి నగేష్ , శ్రీనివాసు , యాదల నాగేశ్వరావు ప్రభాకర్ చారి , బొల్లిని నాగరాజు జగదీష్ , దరిపల్లి వీరబాబు జి నరేందర్ రామకృష్ణ తాటి వెంకటేశ్వర్లు మట్టిపల్లి హనుమంతరావు సుంకర్ల శ్రీనివాస్ , పిట్టల నాగేశ్వరావు , రావుల హనుమంతరావు టీవీ రాజు చల్లా అనుమంతు సద్దాం భారీ మల్సూరు రాంబాబు లక్ష్మణ్ రవి షకీన , కొల్లి బలం గీత , బీఎస్పీ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## గుండె పనిచేయకుండా ఆగిపోయిన వ్యక్తులకు సిపిఆర్ అత్యవసరం

### జిల్లాకలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్లి

### అదనపు కలెక్టర్ కే సీతారామారావు





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** గుండె పని చేయకుండా ఆగిపోయిన వ్యక్తులకు వైద్య సహాయం అందే వరకు ప్రాణాలు నిలపడానికి సి పి ఆర్ (కార్డియోపల్మనరి రీససిటేషన్ ) అత్యవసరం అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో గురువారం కలెక్టరెట్ సిబ్బందికి సి పి ఆర్ పై అవగాహన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. గుండె పని చేయకుండా ఆగిపోయి శ్వాస తీసుకోకుండా స్పృహ కోల్పోయిన వ్యక్తులకు మాత్రమే సి పి ఆర్ విధానం ఉపయోగించాలని గుండె పోటు కు ఈ విధానము ఉపయోగించారాదని సూచించారు.ఇటీవల గుండె పనిచేయకుండా ఆగిపోవటం లాంటి సంఘటనలు పెరిగిపోతున్నాయని అలాంటి సమయంలో సి పి ఆర్ పై ప్రతి ఒక్కరు కనీస అవగాహన కల్గి ఉండాలని తద్వారా ఎవరైనా ప్రమాదం లో ఉంటే వెంటనే స్పందించి సి పి ఆర్ చేస్తే ప్రాణాలు కాపాడిన వారు అవుతారని తెలిపారు. సి పి ఆర్ చేసేటప్పుడు వ్యక్తి లను బట్టి ఛాతి పై ఒత్తిడి చేయాలని, ఎక్కువ ఒత్తిడి చేయకూడదని స్పష్టం చేశారు.తదుపరి వైద్యులు సృజన, శరణ్య సి పి ఆర్ ఎలా చేయాలో అందరికి అర్థం అయ్యేలా ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది, కలెక్టరెట్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్..

### చివ్వేంల ఎస్ ఐ మహేష్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పేకాట ఆడుతున్న అరుగురిని అరెస్టు చేసిన సంఘటన చివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా చివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధి బీబీగూడెం శివారులో ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు రైడ్ చేయగా పేకాట ఆడుతున్న వ్యక్తులు సుంకరి సైదులు,కలకోట్ల రవి, పడిదల గురువయ్య, పడిదల సైదులు, కొదమగుండ్ల నగేష్,ఏదాసు నాగయ్య లను అదుపులోకి తీసుకుని వారి నుంచి మూడు వేల రూపాయల నగదు,ఆరు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని చివ్వేంల ఎస్ ఐ మహేష్ తెలిపారు.

# డాక్టర్ గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం

## డాక్టర్‌కు షోకాస్ నోటీస్ జారీ,





**అక్షర విజేత తెలకపల్లి :** తెలకపల్లి పీహెచ్సీని ఆకస్మిక తనిఖీ, ఎప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెంచాలి, ఆరోగ్య కేంద్రాల పరిశుభ్రత, మందుల లభ్యతపై కలెక్టర్ దృష్టి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గురువారం తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడి, ఫార్మసీలోని మందుల స్టాక్, రోగులకు అందిస్తున్న చికిత్స, రిజిస్టర్లు, రిపోర్టులు వంటి వివరాలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కల్పించేలా కలెక్టర్ స్వయంగా తన రక్తపోటు (బిపి)ని పరీక్షించుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజల ఆరోగ్యం పట్ల వైద్యులు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ సందర్శించిన సమయంలో డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు అనధికారికంగా గైర్హాజరు కావడంపై డాక్టర్‌కు షోకాస్ నోటీస్ జారీ చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్‌కు కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ%""%రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల వైద్యానికి అధిక నిధులు ఖర్చు చేస్తూ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రతి గ్రామానికి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (%ూఎజం%), ఉప కేంద్రాలు, సమాజ ఆరోగ్య కేంద్రాలను విస్తృతంగా ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కేంద్రాల్లో పనిచేసే వైద్యులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, ఉత్తమ వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత తమదేనని గుర్తు చేశారు. వైద్యులు రోగులతో ప్రేమగా, సహానుభూతితో ప్రవర్తించాలని, ఆసుపత్రులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలన్నారు. శుభ్రత, ఔషధాల లభ్యత, ప్రసూతి సేవలు, అత్యవసర చికిత్స వంటి అంశాల్లో ఎటువంటి లోపం ఉండకూడదని అధికారులు ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పీహెచ్సీలలో గర్భవతులకు అన్ని వసతులు కల్పించి డెలివరీల సంఖ్య పెంచాలని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖప్రసవం అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్సీలలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి, ప్రతిరోజూ ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారనే వివరాలు వైద్య సిబ్బంది, రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందుబాటులో ఉన్నారా లేదా, ఇక్కడ ఎంతమంది డాక్టర్లు, సిబ్బంది పని చేస్తున్నారు, ప్రతి వార్డులో అవసరమైన పరికరాలు ఉన్నాయా అనే విషయాలను కూడా వివరంగా తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది బాగా పనిచేసి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

# తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిశీలన జిల్లా కలెక్టర్







**అక్షర విజేత తెలకపల్లి :** విద్యార్థుల గైర్హాజర్ పై ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలి, విద్యార్థుల హాజరు శాతం పెంచే బాధ్యత ప్రధానోపాధ్యాయులదే, పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోండి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్‌ను గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల సమయపాలన, బోధనా ప్రమాణాలను పరిశీలించారు. కలెక్టర్ పాఠశాల తరగతులను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు పాఠశాలలో ఉన్నారో, వారిలో ఈరోజు ఎంతమంది హాజరయ్యారో తెలుసుకున్నారు. 126 మంది విద్యార్థుల్లో కేవలం 91 మంది మాత్రమే హాజరయ్యారని గుర్తించి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయుడి పైనే ఉంటుంది. ప్రతి ఉపాధ్యాయుడు కూడా తల్లిదండ్రులతో సమన్వయం చేసుకొని 100% హాజరు సాధించేలా చర్యలు తీసుకోవాలి, అని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ఉపాధ్యాయులు ఫేషియల్ అటెండెన్స్ విధానం పద్ధతిని సక్రమంగా అమలు చేస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తుండాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ, %""%. ఈసారి పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకుని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల్లో పోటీ భావన పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. గణితంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టండి. ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి వారం పరీక్షలు నిర్వహించి విద్యార్థుల పురోగతిని అంచనా వేయండి, అని ఆయన ఉపాధ్యాయులకు ఆదేశించారు. తరగతి గదుల్లో బోధనను మరింత ప్రాక్టికల్‌గా, ఆసక్తికరంగా మార్చాలని సూచిస్తూ, దీర్ఘకాలంగా గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించి తల్లిదండ్రులతో సమీక్షలు నిర్వహించాలన్నారు. కలెక్టర్ పాఠశాల పరిసరాలను పరిశీలించి, శుభ్రత, పాఠశాల నిర్వహణ, మరియు విద్యార్థుల క్రమశిక్షణపై అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ జాకిర్ ఆలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శోభన్ బాబు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# కార్మికుల హక్కులకై పోరాడుదాం

## టియుసిఐ





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో టియుసిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు టియూసిఐ జిల్లా అధ్యక్షుడు గొడ్డలి నర్సయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.దీనికి ప్రారంభోపన్యాసంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కొరకు ప్రతి ఒక్కరు పోరాడాలని కోరారు. మొదటి క్లాస్ టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు కే.సూర్య మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న ఈ దోపిడీ ప్రభుత్వాలపై తిరుగుబాటు జెండా ఎగరవేయకుండా సమస్యలు పరిష్కారము కావని అన్నారు.సంగటిత అసంఘటిత కార్మికులను ఐక్యం చేస్తూ భారత రాజ్యాంగం ప్రకారం ఉన్నటువంటి చట్టాలను అమలుపరచకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని నిర్వీర్యం చేస్తూ, రద్దు చేయటం సమంజసం కాదని వాటిని సాధించుకోవడం కోసం పోరాటం చేయాలని అన్నారు.కనీస వేతనాల చట్టాల ప్రకారం 26 వేల జీతం చెల్లించాలని,వ్యవసాయ పనులలో, భవన నిర్మాణ కార్మిక రంగంలో పనిచేస్తున్న కూలీలకు లింగ వివక్షత లేకుండా సమాన పనికి, సమాన వేతనం చెల్లించాలని అన్నారు.అదేవిధంగా కేజీబీవీ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు పని భారము తగ్గించి,ఖాళీలను భర్తీ చేసి సరియైన వేతనము చెల్లించాలని అన్నారు.రెండవ క్లాస్ కార్మిక చట్టాల గురించి టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ మాట్లాడుతూ కార్మికులకు 29 రకాల చట్టాలు ఉన్నాయని వాటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడులుగా చేసి కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారు అన్నారు. పూర్వకాలంలో భూస్వాముల కింద బానిస బతుకులో బతికిన విధంగా సెలవులు లేకుండా చేస్తూ వారి యొక్క శక్తి సామర్థ్యాలను కూడా నిర్వీర్యం చేసి అక్షేతనంగా శక్తిహీనులుగా చేస్తున్నారు. పారిశ్రామిక విభాగాల చట్టం, ఇన్సూరెన్స్ చట్టం, బోనస్ చట్టం, వేతనాల చెల్లింపుల చట్టం ఇంకా అనేక రకాల చట్టాలపై అవగాహన కల్పిస్తూ దోపిడి నుండి మనలో మనం రక్షించుకోవాలని కార్మిక రాజ్య స్థాపన జరగాలని కోరారు. అందుకు ప్రపంచ కార్మికులారా ఏకంకాండని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, టియుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, కోశాధికారి ఐతరాజు వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు దర్శనం రమేష్, చెడుపాక రవి,శేషగిరి,రజాక్, కిట్టయ్య, సంసోన్, సుధాకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి స్కూల్ లో వరల్డ్ డిక్షనరీ డే



**అక్షర విజేత ఖమ్మం :-** త్రివేణి పాఠశాలలో గురువారం వరల్డ్ డిక్షనరీ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విద్యార్థులకు వొకాబులరీ మరియు డిక్షనరీ ఉపయోగం మీద వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న ప్రపంచ నిఘంటువుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. దీనికి ప్రధాన కారణం, 18వ శతాబ్దపు ప్రముఖ నిఘంటువుల రచయిత నోవా వెబ్‌స్టర్ ఇదే రోజున జన్మించారు. భాషా అభివృద్ధికి నిఘంటువులు అందించిన సేవలను గుర్తు చేసుకోవడానికి ఈ రోజును పాటిస్తారు అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నిఘంటువుల దినోత్సవం సందర్భంగా, భాషాభిమానులు, విద్యార్థులు, పండితులు నిఘంటువుల ప్రాముఖ్యతను తెలుసుకుంటారు. భాషా పరిజ్ఞానాన్ని మెరుగుపరచుకోవడానికి, కొత్త పదాలను నేర్చుకోవడానికి, తమ సంస్కృతిని, భాషను గౌరవించుకోవడానికి వరల్డ్ డిక్షనరీ డే ప్రోత్సహిస్తుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు సి ఆర్ ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీసీ బంధుకు మాస్ లైన్ మద్దతు.

## కొత్తపల్లి శివకుమార్, సిపిఐ (ఎం.ఎల్ ) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఈనెల 18న జరిగే బీసీ బందుకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, శాసనసభలో చేసిన తీర్మానాన్ని, గవర్నర్ ఆమోదించకుండా ఉండటం, కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చకపోవడం విచారకర విషయం అన్నారు. బీసీ రిజర్వేషన్ విషయంలో టిఆర్ఎస్ ,బిజెపి లు కపట నీతి ని ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆరోపించారు. బీసీ బిల్లును అడ్డుకుంటామని బిజెపి ఎంపీ బండి సంజయ్ బహిరంగంగా మాట్లాడుతున్నారని, బీసీ బిల్లును అడ్డుకొనే బిజెపిని రాష్ట్రంలో అడ్రస్ లేకుండా చేయాలని బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్ బీసీలకు న్యాయబద్ధమైనదని, దానిని అమలు చేయించుకునే క్రమంలో బీసీ సంఘాలకు సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. 18న జరిగే బీసీ బందులో పార్టీ సభ్యులందరూ క్రియాశీలకంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కార్మికుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు అఖిల్ కుమార్, ఐపాకిమ్స్ రాష్ట్ర నాయకులు పేర్ల నాగన్న టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నరసన్న తదితరులు పాల్గొన్నారు

# 5 బాధిత కుటుంబాలకు మనోధైర్యం తెలిపి 5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేసిన ఆపద్బాంధవుడు.!

## తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త !!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేటమండలంలోని ఇటీవల అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు శివంపేట్ తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా. మండలంలోని బిఖ్య తండా గ్రామపంచాయతీ పరిధిలో, ధనావత్ ధన్ సింగ్, నాను తండాలోని హరి సింగ్, సిత్య తండా మునవత్ రాములు నాయక్, అనారోగ్యంతో మరణించడం జరిగింది. ప్రతి కుటుంబానికి 5000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అలాగే గంగాయపల్లి గ్రామపంచాయతీ లోని ఎండి మైమద్, సైదుగారి బాలయ్య, ఇటీవలే మరణించిన విషయం పవన్ గుప్తా ద్వారా విషయం తెలుసుకొని 10000/- లు ఆర్థిక సాయం అందజేశారు. పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా ప్రతిరోజు ప్రజాసేవలో కష్టమొచ్చినా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు సుశీల సురేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్ నాయ క్ హనుమంతు విట్టల్ లక్ష్మణ్. బీక్య తాండ, మాజీ వార్డ్ మెంబర్ కిషన్ కోలా పింక్, యువ నాయకులు రాజేందర్ కే రాజు కే బీక్య దుర్గ్య జై సింగ్ బాల్ సింగ్, చందర్, కూన్య ,సాల్య డి సురేష్ ,రవీందర్, సామ్య,సాక్రియ, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దశంకరపేట లో గృహ వినియోగదారుల అవసరాల కోసం కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను ఆన్ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి





**అక్షర విజేత మెదక్ :** పెద్దశంకరపేట మండల కేంద్రంలో విద్యుత్ వినియోగంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి గృహ వినియోగదారుల కోసం కొత్త 100 కెవి ట్రాన్స్ ఫార్మర్ ను గురువారం ఉదయం ఆన్ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. మండల కేంద్రంలోని పాత ట్రాన్స్ఫార్మర్ లోడు ఎక్కువ కావడంతో గృహ వినియోగదారులు తరచుగా తక్కువ. లో వోల్టేజీ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు ఎదుర్కొంటూ వచ్చారు. దీనిపై ప్రజల విజ్ఞప్తిని స్వీకరించిన ఎమ్మెల్యే తక్షణమే చర్యలు తీసుకొని, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ప్రజల అవసరమే తన ధ్యేయమని పేర్కొంటూ డాక్టర్ సంజీవరెడ్డి కొత్త ట్రాన్స్ఫార్మర్‌ను స్వయంగా ఆన్ చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమానికి పెద్దశంకరపేట మండలంలోని స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, సెక్షన్ ఏఈ యాసీన్ లైన్మెన్ గంట సుధీర్ , ఖాదర్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ నరేంద్ర పటేల్, సదాశివరావు పాటిల్, రాజ్ మోహన్ కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం నా బాధ్యత. ప్రతి ఇంటికి ఇందిరమ్మ జీరో బిల్లు నిరంతర విద్యుత్ సరఫరా అందించడం ప్రభుత్వం లక్ష్యం. అందుకే ఇక్కడి ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేశాం," అని అన్నారు. గ్రామ ప్రజలు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# దక్షిణ భారత సైన్స్ డ్రామా పోటీలో రాష్ట్రస్థాయికి ఎంపిక



**అక్షరవిజేత,గాంధారి :** కామారెడ్డి లో నిర్వహించిన జిల్లా స్థాయి దక్షిణ భారత సైన్స్ డ్రామా పోటీలో పీఎం శ్రీ గాంధారి ఉన్నత పాఠశాల విద్యార్థులు%ఎ% ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అందరికీ పరిశుభ్రత అంశంపై ఆరోగ్యంలో పరిశుభ్రత పాత్ర పై వీరు ప్రదర్శించిన నాటిక అందరిని ఆకట్టుకున్నది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సుజాత మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు సైన్స్ డ్రామాలో రాష్ట్ర స్థాయికి ఎంపికకావడం ఎంతో ఆనందకరమని తెలిపారు. ఈనెల 17వ తారీఖున హైదరాబాదులో (%ూజజు=%) స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ప్రాంగణంలో రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారు. ఈ నాటికను ప్రదర్శించిన విద్యార్థులు వైష్ణవి ,సంజన, శ్రీజ, రషిక, నిస్సి, శ్రీనిధి ,శివాని,అక్షర మరియు గైడ్ టీచరుగా వ్యవహరించిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు శంకర్ గౌడ్ ,శరణ్య నీ ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# తమ్ముడి ఇంట్లో చోరికి పాల్పడిన సోదరుడు

## మహ్మదీయ కాలనీలో చోరి కేసును చేదించిన పోలీసులు

## వివరాలు వెల్లడించిన సిఐ శ్రీనివాస్ రాజ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వ్యాపారంలో నష్టాలు రావడంతో తమ్ముడి వద్ద ఉన్న సొమ్ముపై కన్నేసి అతని ఇంట్లో చోరికి పాల్పడ్డాడు అన్న. పది రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మహ్మదీయ కాలనీలో జరిగిన భారీ చోరీ కేసును చేదించినట్లు నిజామాబాద్ నగర సిఐ శ్రీనివాస్ రాజ్ తెలిపారు. నగరంలోని 2వ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న మహ్మదీయ కాలనీకి చెందిన మహ్మద్ సాబిక్ పాషా తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికెళ్లాడు. తెల్లవారున తిరిగి రాగా తాళాలు బద్దలుకొట్టి ఉండడం నగదుతో పాటు బంగారం చోరికి గురి కావడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. అక్కడ ఎలాంటి ఆనవాళ్ళు లేకపోవడంతో ఇంటి ప్రక్కనే ఉన్న అతడి సోదరుడిపై అనుమానంతో విచారణ జరిపారు. ఇటీవల కాలంలో వ్యాపారంలో మహ్మద్ షాబీర్ పాషా అన్న అయిన మహ్మద్ షఫీ పాషా దివాలా తీసినట్లు గుర్తించారు. అప్పులు పెరిగి చెల్లించడంలో ఇబ్బంది పడడంతో తమ్ముడు ఇంటికి తాళం వేసి వెళ్లగానే పథకం ప్రకారం తమ్ముడి ఇంటి తాళం పగుల గొట్టి రెండు తులాల బంగారు ఉంగరాలు,7 లక్షల నగదు ఎత్తుకెళ్లాడు. పోలీసుల విచారణలో నేరం అంగీకరించడంతో మహ్మద్ షఫీ పాషాను అరెస్టు చేసి అతని వద్ద నుంచి బంగారం,నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించడంలో రెండవ టౌన్ ఎస్ హెచ్ వో షేక్ ముజాహిద్ తో పాటు పోలీసులను సీపీ సాయిచైతన్య అభినందించినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి





**అక్షర విజేత తెలకపల్లి :** నిజమైన లబ్ధిదారులకే ఇళ్లు మంజూరు చేయాలి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంను వేగవంతంగా పూర్తి చేయడం అధికారులు, ప్రధాన బాధ్యత అని అన్నారు గురువారం ఆయన తెలకపల్లి మండల కేంద్రంలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ స్కీం కింద జరుగుతున్న ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పురోగతిని తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇల్లు అనేది పేదల కలల ఇంటి పథకం. నిజమైన లబ్ధిదారులకే ఇళ్లు మంజూరు కావాలి. ఎవరైనా అనర్హులు ఎంపికైతే వారిని జాబితా నుండి వెంటనే తొలగించాలి, అని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిని గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయో, వాటిలో ఎన్ని పూర్తయ్యాయో, ఇంకా ఎన్ని ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా సాగాలని, మంజూరైన ఇళ్లు ప్రారంభించకుండా వదిలేస్తే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి అర్హుడు త్వరగా గృహం పొందేలా అధికారులు కృషి చేయాలి. పేదల గృహ కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణ పనుల గురించి వివరించారు. కొన్ని ఇళ్లు వివిధ దశలో ఉన్నాయని, మరికొన్నింటిలో పనులు త్వరలో ప్రారంభమవుతాయని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ జాకిర్ ఆలీ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ మరియు ఇంజినీరింగ్ విభాగ అధికారులు ఈ తనిఖీలో పాల్గొన్నారు.

# పాపన్నపేటలో 346 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

అసిస్టెంట్ డైరెక్టర్ పవన్ కుమార్





**అక్షరవిజేత,పాపన్నపేట :** 7 వ విడత జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమములో భాగంగా మండల కేంద్రమైన పాపన్నపేట లో గురువారం 4 నెలల పై బడిన పశువులన్నీటికీ ఉచితంగా 346 పశువులకు టీకాలు ఇచ్చినట్లు పశు వ్యాది నిర్ధారణ ప్రయోగశాల అసిస్టెంట్ డైరెక్టర్ టి పవన్ కుమార్ తెలిపారు. పశువులలో టీకా యొక్క రోగ నిరోధక శక్తి స్థామర్థ్యాన్ని పరీక్షించే నిమిత్తం 7 గేదెలు 2 ఆవులయందు రక్త నమూనాలు సేకరించడం జరిగిందన్నారు.గాలికుంటు వ్యాధి వైరస్ వలన సోకుతుందని, ఈ వ్యాధి సోకడం వల్ల పశువులలో ఉత్పాదక శక్తి ,పునరుత్పత్తి శక్తి స్థామర్థ్యం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ వ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుందన్నారు. నాలుగు నెలల వయసు దాటిన దూడలకు, పెద్ద పశువులకు ఏడాదికి రెండు సార్లు అనగా 6 నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు కచ్చితంగ ఇప్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువ్యాధి నిర్ధారణ ప్రయోగ శాల సహాయ సంచాలకులు టి.పవన్ కుమార్, పాపన్నపేట మండల పశువైద్య అధికారిని డాక్టర్ పి సౌమ్య, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సతీష్ కుమార్, సురేష్, సమీర్,సిబ్బంది యాదయ్య, గోపాల మిత్రలు సాయిలు, బాలరాజ్ గ్రామ పశు పోషకులు పాల్గొన్నారు.

# జనం ప్రాణాలు కాపాడే శక్తి డాక్టర్లకే ఉంది కే ఎల్ ఆర్

పేదలకు వైద్యం అందుబాటులో ఉండాలి

సంపదే ముఖ్యం కాదు సేవ భావంతో పని చేయాలి

సెవన్ స్టార్ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి







**అక్షర విజేత మహేశ్వరం :** వైద్యోనారాయణో హరి అన్నారు పెద్దలు.. చనిపోయే వ్యక్తికి ప్రాణం పోసేది ఒక్క డాక్టర్లు మాత్రమేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఇవాళ కందుకూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెవన్ స్టార్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో కొన్ని విభాగాలను కేఎల్ఆర్,ప్రారంభించారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ.దేవుడితో సమానంగా వైద్యులను ప్రజలు చూస్తారని గుర్తు చేశారు. అందువల్ల డబ్బులు, సంపాదనే ముఖ్యం కాకుండా సామాజిక ధృక్పథం, సేవాభావంతో పేదలకు వైద్యం అందించాలని యాజమాన్యాన్ని కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు పోటీతత్వంతో పని చేసి రోగులకు మంచి వైద్యం, చికిత్సలు అందించాలని లక్ష్మారెడ్డి, సూచించారు.తల్లిదండ్రులు జన్మనిస్తే.అనారోగ్యం నుంచి విముక్తి కల్పించి వైద్యులు పునర్జన్మ ఇస్తారని కిచ్చెన్నగారు కొనియాడారు. ప్రతీ వ్యక్తికి వైద్యం అందుబాటులో ఉండాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆకాంక్షించారు. అనంతరం మన్సాన్ పల్లిలో ఇట్టమోని రాజు యాదవ్,నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం నాయకులు సహా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ విభాగాల నాయకులు, నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నంది అవార్డు అందుకున్న అక్షర విజేత విలేకర్ కు ఘనంగా సన్మానం!

మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల అక్షర విజేత న్యూస్ పేపర్ విలేకర్ రాజిపేట నాగేష్ ను మాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారకరామారావు కళా ప్రాంగణంలో తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, మరియు ఎమ్మెల్సీ దయాకర్ రావు దంపతుల చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్న రాజిపేట నాగేష్ ను శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రతినిత్యం ఎన్నో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎనలేని కృషి చేసినందుకు మ్యాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ కు ముందుగాప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నంది అవార్డు రావడం అభినందనీయమైన విషయమని అన్నారు. ఈ నంది అవార్డు రావడంతో మరింత బాధ్యతగా ప్రజా సమస్యల అవసరాల గురించి వార్త కథనాలను రాయాలని అన్నారు. ఇలాంటి అవార్డులను భవిష్యత్తు కాలంలో మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, స్థానిక గ్రామ తాజామాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ రాజి పేట పద్మ వెంకటేశ్వర్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్, గ్రామ బిరాస అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, మరియు పబ్బా మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు..

# మృతుల కుటుంబాలకు వైష్ణవి ఇండస్ట్రీస్ సహకారం మరువలేనిది...





**అక్షర విజేత,ములుగు ప్రతినిది :** గత మూడు సంవత్సరాల గా వైష్ణవి ఇండస్ట్రీస్ యాజమాని కొమురవెల్లి వైష్ణవి హరినాథ్ తన స్వగ్రామం నల్లగుంట కు ఏదైనా చేయాలని ఉద్దేశంతో గ్రామంలో గత మూడు సంవత్సరాల నుంచి మరణించిన కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం ను గ్రామం లో వారి తనవంతు సహకారం గా చేయడం జరుగుతుంది.నల్లగుంట సీనియర్ కాంగ్రెస్ నేత మోరే లింగస్వామి ఆధ్వర్యంలో మూడు కుటుంబాలకు వైష్ణవి ఇండస్ట్రీస్ పంపిన బియ్యం ను ఒకొక్క కుటుంబానికి 50 కిలోల చొప్పున పంపిణీ చేయడం జరిగింది.మృతుల కుటుంబ సభ్యులకు వైష్ణవి ఇండస్ట్రీస్ తన వంతు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గ్రామంలో తన వంతు సహాయం చేస్తే ముందుకు పోవడం జరుగుతుంది.గ్రామంలోని పెద్ద మనుషులు వైష్ణవి ఇండస్ట్రీస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ పంపిణీ కార్యక్రమం లో మోరే లింగస్వామి పసుల వంశీ,గడ్డం భద్రయ్య,దూడపాక దేవేందర్,నితిన్,వెంకటేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం

18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి




**అక్షర విజేత షాద్నగర్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మరియు జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ మరియు జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర బంద్ ను బిసిసిఎల్ విజయవంతం చేయాలని బిసి సేన షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ అప్ప పిలుపు ఇచ్చారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే డిమాండ్‌పై పోరాటం ముమ్మరమవుతోంది. ఎన్నికల ప్రకటన అనంతరం రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే ఆదేశాలు సుప్రీం కోర్టు తీర్పుకు విరుద్ధం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పేర్కొన్న నేపథ్యంలో, బిసి ఐకాస పిలుపుతో ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించబడుతుంది. ఈ బంద్‌ను విజయవంతం చేయాలని షాద్ నగర్ బీసీ సేన తాలూకా అధ్యక్షులు, ఉద్యమ నాయకుడు కత్తి చంద్రశేఖర అప్ప పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ "బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ ఉద్యమం కేవలం ఒక ప్రాంతానికి లేదా పార్టీకి సంబంధించినది కాదుబీ ఇది ప్రతి బీసీ వర్గానికి సంబంధించిన న్యాయమైన హక్కు కోసం సాగుతున్న పోరాటం. 42% రిజర్వేషన్లు సాధించే వరకు మా ఉద్యమం ఆగదు," అని తెలిపారు. అదే రోజు ఉదయం షాద్నగర్ ముఖ్య కూడలిలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. షాద్నగర్ మరియు పరిసర ప్రాంతాల అన్ని వర్గాల, అన్ని కులాల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని బీసీలకు సంఘీభావం తెలియజేయాలని ఆయన కోరారు. అదేవిధంగా, 18వ తేదీన ఆసుపత్రులు మరియు మందుల దుకాణాలు మినహా మిగతా అన్ని వ్యాపార సంస్థలు, దుకాణాలు బంద్‌లో పాల్గొని ఉద్యమ విజయానికి తోడ్పడాలని కత్తి చంద్రశేఖర అప్ప పిలుపునిచ్చారు..

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం తప్పనిసరీ: పశు వైద్యాధికారి కావ్య



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పశువులకు ఏడవ విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతున్నదని పశు వైద్యాధికారి కావ్య తెలిపారు. తేదీ 15 నుండి 11 నవంబర్ వరకు ఏడవ విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా మండలంలోని అన్ని గ్రామాలలో టీకాలు వేయడం జరుగుతుంది. గోజాతి మండలంలో నివి 1400 ఉండగా గేద జాతి 4800 మొత్తం 6,200 పశువులకు మూడు టీంలు ఏర్పడి పాడి రైతులు టీకాలు ఇప్పించుటకు సహకరించగలరని మరియు డాక్టర్ కావ్య మాట్లాడుతూ కాలు కుంటి వ్యాధి సోకిన పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుంది అన్నారు. రైతులు ఈ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి పశు వైద్య అధికారుల సలహాలు తీసుకుంటే పశువులను రక్షించుకోవచ్చని ఆమె అన్నారు. పశువులు ఉన్న ప్రతి రైతు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# అక్రమ నిర్మాణాన్ని తొలగింపు కోసం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా...





**అక్షర విజేత దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని హజ్రత్ సయ్యద్ సులేమాన్ షావలి ఖాద్రి దర్గా ముతవలిల కుటుంబ సభ్యులు గురువారం నాడు ఆర్డీవో కార్యాలయం, మున్సిపాలిటీ కార్యాలయం ముందల ధర్నా నిర్వహించారు. ఎస్‌బీఐ ఏటీఎం వెనుకల 405 సర్వే నెంబర్‌లో కట్టిన అక్రమ నిర్మాణం వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు.వివరాల్లోకి వెళితే రెవిన్యూ మరియు వాక్ బోర్డు అధికారులు ఇటీవల వచ్చి జాయింట్ సర్వే నిర్వహించి అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని సర్వే నెంబర్ 405 దర్గా ఇనాం భూమిలో ఉన్నట్టు నిర్ధారించారు. రెవెన్యూ మరియు వాక్ బోర్డు సర్వే నివేదిక రాగానే అక్రమంగా నిర్మించిన కట్టడం వెంటనే తొలగిస్తానని మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ గతంలో కలెక్టర్ ప్రజావాణిలో హామీ ఇచ్చినట్లు ముతవలిల కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఇప్పుడు మున్సిపల్ కమిషనర్ మాట మార్చి ఆర్డీవో తొలగిస్తారని చెప్పడంతో... ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టక తప్పలేదని వారు పేర్కొన్నారు.ఈ అక్రమ కట్టాడాన్ని తొలగింపు మరియు మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ వారు ఇప్పటికే రెండుసార్లు కలెక్టరేట్‌లో ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. తమ ఆందోళనపై అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని న్యాయం చేయాలని దర్గా ముతవలిల కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# గూడ్స్ వాహనాల్లో అధికం గా ప్రయాణించరాదు....

ఇతర వాహనాల్లో పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు తప్పవు.... ఎస్ఐ చల్ల రాజు



**అక్షర విజేత,వెంకటాపూర్,(రామప్ప) :** వెంకటాపూర్ మండలం లో గురువారం రోజున గూడ్స్ మరియు ఇతర వాహనదారులకు జవహర్ నగర్ వద్ద ఎస్ఐ చల్ల రాజు ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ప్రయాణికులు ఎవరు కూడా గూడ్స్ వాహనాల్లో ప్రయాణించరాదని అదేవిధంగా వాహనాలలో పరిమితికి మించిన వాహనదారులను, ప్యాసింజర్లను అలో చేయవద్దని,అదేవిధంగా వాహన ఓనర్లు ఎవరైతే ఉన్నారో వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోవాలని,తగిన జాగ్రత్తలను పాటించవలసిందిగా చెప్పటం జరిగింది.ఒకవేళ ఎవరైనా పై నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకోబడుతుందని వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది,ప్రయాణికులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి ఎంపీడీవో గా విజయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

ఎంపీఓగా కిరణ్ బాధ్యతల స్వీకరణ





**అక్షర విజేత :చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ఎంపీడీవో గా తూపట్ల విజయ్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో మధుసూదన్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయగా ఆ స్థానంలో విజయ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మాపూర్ నుండి డిప్యూటేషన్ పై జమ్మికుంటలో విధులు నిర్వహిస్తూ చిగురుమామిడికి అధికారులు ఆదేశాల మేరకు వచ్చినట్టు చెప్పారు.మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని మండల ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ కోరారు.గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.చిగురుమామిడి ఎంపీఓగా కిరణ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు.కిరణ్ కుమార్ గతంలో చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో కార్యదర్శిగా పనిచేసే పలు గ్రామాలు అభివృద్ధికి కృషి చేశారు.బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను మండల పరిషత్ ఉద్యోగులు,కారోబార్ లు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# మొక్కజొన్న చేనులో పాము కాటు.. రైతు మృతి

లక్ష్మీదేవి పేట లో విషాదం





**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప):** వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన కేతిరి సమ్మయ్య (70) అనే రైతు పాము కాటుతో గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఉదయం 10గంటల ప్రాంతంలో లక్ష్మీదేవి పేట శివారు పెద్దమ్మ కుంట సమీపంలో తన వ్యవసాయ భూమిలో వేసిన మొక్కజొన్న కంకులను భార్య ఓదెక్కతో కలిసి కోస్తున్నారు. ఈ క్రమంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో సమ్మయ్య పాముకాటుకు గురయ్యాడు. సమీపంలో వరి పంటకు మందు పిచికారి చేస్తున్న కుమారుడు రమేష్ కు విషయం చెప్పడంతో వెంటనే అతడిని చికిత్స కోసం 108 అంబులెన్స్ లో ములుగు జిల్లా కేంద్రానికి తరలించారు. అప్పటికే విష ప్రభావంతో సమ్మయ్య మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. సమ్మయ్యకు ఇద్దరు కుమారులు కాగా రెండవ కుమారుడు రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దాని నుంచి తేరుకోక ముందే అందరితో కలిసి మెలిసి ఉండే సమ్మయ్య అనూహ్యంగా పాముకాటుకు గురై మృతి చెందడంతో లక్ష్మీదేవి పేట గ్రామంలో విషాదం నెలకొంది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# సెవెన్ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి







**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం కొత్తగూడ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన సెవెన్ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ను మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వైద్యులు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో హాస్పిటల్ ప్రారంభించబడిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దరామయ్య. కందుకూరు మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, గంగపురం లక్ష్మీ నరసింహ రెడ్డి. దేవర్శెట్టి చంద్రశేఖర్, సురసాన్ని రాజశేఖర్ రెడ్డి, మేఘనాథ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా దేవేందర్,గుయ్యాని సామయ్య,.యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,దీక్షిత్ రెడ్డి,సామ మహేందర్ రెడ్డి. మాజీ మార్కెటింగ్ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి,పొట్టి ఆనంద్,లక్ష్మణ్ నాయక్ మాజీ సర్పంచులు కాసుల రామకృష్ణారెడ్డి. బ్రాహ్మణ పెల్లి జ్యోతి చంద్రశేఖర్. కాకి ఇందిరా దశరథ ముదిరాజ్ శ్రీహరి ముదిరాజ్. పరం జ్యోతి. దేరంగుల జంగయ్య. మాజీ ఎంపీటీసీలు, కాకి రాములు ముదిరాజ్. గుండాల సురేష్. పాపగండ్ల వెంకటేష్. కుమ్మరి నరేష్. గోరింకల రామకృష్ణ. కాకి రవీందర్. నల్లి శ్రీధర్. జక్కుల నరసింహ పాల్గొన్నారు.

# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి

చాటి చెప్పాలి.

వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ ను

సందర్శించిన...

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి

ధనసరి అనసూయ సీతక్క








**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప) :** గురువారం రోజున వెంకటాపూర్ మండలం పాలంపేట లోని హరిత కాటేజ్ లో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ శిక్షణలో భాగంగా గత తొమ్మిది రోజులుగా కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, తెలంగాణ టూరిజం తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నడుస్తున్న ఈ శిక్షణా శిబిరాన్ని మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని మంత్రి సీతక్క సందర్శించి శిక్షణ తీసుకుంటున్న వాలంటీర్స్ తో ముఖాముఖి మాట్లాడి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క కాకతీయుల చరిత్ర గురించి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రం, విదేశాల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తన జీవితం లో ఏ విధంగా ఈ స్థితికి వచ్చాను ఇక్కడున్న ప్రాంత ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడానికి వచ్చిన మీ అందరికీ అభినందనలు, మీరు ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశం మీరు ఇక్కడి నుంచి వెళ్ళాక మీ ప్రదేశాల్లో కాకతీయుల గురించి వివరించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ వరుసగా ఇది నాలుగవసారి వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ రామప్పలో నిర్వహిస్తున్నామని ప్రతి సంవత్సరం వివిధ ప్రదేశాల నుండి వివిధ దేశాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు కాకతీయుల కళా సంపద వారసత్వం వాటిని ఎలా కాపాడుకోవడం అనే అంశాల మీద మరియు వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ మాట్లాడుతూ మంత్రి గారు పర్యాటక రంగానికి మరియు మేడారంకి ఏవిధంగా అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తున్నారో, టూరిజం తెలంగాణలో ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో, ముఖ్యంగా యూత్ కి ప్రజలకు పర్యాటకం ఏ విధంగా దోహదపడుతుందనే అంశాల గురించి వివరించారు. గురువారం శిక్షణలో భాగంగా ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి ఎన్ఐటి నుండి వచ్చి జాగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద మరియు సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ వైఎల్ శ్రీనివాస్ క్యాంపుకు వచ్చి వాలంటీర్స్ కి ముఖ్యమైన సలహాలు సూచనలు టూరిజం కల్చర్ హెరిటేజ్ గురించి వివరించారు. డాక్టర్ జి మహేష్ హెరిటేజ్ ఆఫ్ తెలంగాణ మీద ప్రసంగించారు. ఆ తర్వాత డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ తెలంగాణ టూరిజం ప్రొడక్ట్స్ తెలంగాణ టూరిజం ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది తెలంగాణ టూరిజం యొక్క విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు మరియు డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బందుకు(టీజీఎస్) సంపూర్ణ మద్దతు

బీసీలకు 42 % శాతం రిజర్వేషన్లను సాధించే వరకు పోరాటం

తెలంగాణ జన సమితి. తాండూర్ నియోజకవర్గం ఇంచార్జ్

సాంబూర్ సోమశేఖర్



**అక్షర విజేత, తాండూరు :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిన అనంతరం కూడా ఆ రిజర్వేషన్లు అమలుకు రాజ్యాంగపరమైనటువంటి అడ్డంకులు ఉన్నాయని, సుప్రీంకోర్టు ముందు ఈ తీర్మానం లేదా ప్రభుత్వం ఇచ్చిన జీవో 9 కోర్టుల ముందు చెల్లుబాటు కాదనే వాదన జరుగుతోంది. కొన్ని రోజుల క్రితం హైకోర్టు దానికి ఊతం కల్పిస్తూ తెలంగాణలో తీసుకొచ్చిన బీసీ రిజర్వేషన్ల జీవోకు స్టే ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకోకుండా ప్రజాబాహుల్యానికి న్యాయం జరిగే విధంగా రాజ్యాంగం కల్పించాల్సిన రక్షణలు ఎలా ఉండాలి అనే దాని మీద విపరీతంగా చర్చ జరుగుతూ ఉంది. అందులో భాగమే షెడ్యూల్ 9 గురించి ఇప్పుడు అందరం మాట్లాడుతూ ఉన్నాం. కానీ దేశవ్యాప్తంగా ఈ రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ ఉంది అంటూ, సుప్రీంకోర్టు రూలింగ్ ఒకటి ఉంది అంటూ జరుగుతున్న చర్చ సందర్భంలో.. తెలంగాణలో ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బీసీ బిల్లు రక్షణకు కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్లో చట్టం చేసి షెడ్యూల్ 9లో చేర్చి రక్షణ కల్పించాలని తెలంగాణ జన సమితి డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో 9 వ షెడ్యూల్ గురించి ఒక చిన్న వివరణ. మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 42% రిజర్వేషన్లకు రక్షణ కల్పిస్తూ బిసి బిల్లు తీసుకొచ్చిన అంశానికి రాజ్యాంగపరంగా చట్టబద్ధత ఉందా అనే అంశానికి వస్తే లేదు అని చెప్పవచ్చు దానికి ఈ క్రింది పేర్కొన్న నాలుగు కారణాలు.

1. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉత్తర్వుల ప్రకారం

( K. Krishna Murthy ) V/s Union of India 2010-07- Sec 202) 50%

(కే కృష్ణమూర్తి )వి/ఎస్ యూనియన్ ఆఫ్ ఇండియా 2010-07- %వాఎష 202) 50% రిజర్వేషన్ మించకూడదు అనే తీర్పు స్పష్టంగా ఉంది.

2. కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ పబ్లిక్కు అందుబాటులో ఉంచలేదు. అభ్యంతరాలు స్వీకరించలేదు.

3. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్ గవర్నర్కు ఆమోదం కోసం పంపిన తేదీ 31.8.2025 కానీ జీవో ఎంఎస్ నెంబర్ నైన్ ఉత్తర్వులు ఇష్యూ చేసింది 26.9.2025 అంటే కనీసం గవర్నర్ అభిప్రాయం కోసం మూడు నెలలు ఆగకుండానే జీవో 9 ను విడుదల చేయడం జరిగింది.

4. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రానికి పంపిస్తే కేంద్రం బిసి బిల్ రక్షణకు కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్లో చట్టం చేసి షెడ్యూల్ 9 లో చేర్చి రక్షణ కల్పించాల్సింది కానీ అలా చేయలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే అంశం రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించలేక పోతుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చి రక్షణ కల్పించే వెసులుబాటు ఉన్నది. కాబట్టి తక్షణమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 42 శాతం రిజర్వేషన్లకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉన్నది. అంటే మన పోరాటం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీదనే తెలంగాణ ఉద్యమం లాంటి మరో ఉద్యమం నిర్మించి షెడ్యూల్ నైన్ లో రక్షణ పొందే విధంగా చట్టాన్ని చేయాల్సి ఉంది.

5. బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా అన్ని పార్టీలు అసెంబ్లీలో తీర్మానానికి మద్దతు పలికి ఏకగ్రీవ తీర్మానం చేశాడు. అంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్ర నాయకత్వం బి సి రిజర్వేషన్లకు మద్దతు ఇచ్చింది. కానీ కేంద్రం లో ఉన్న బిజెపి నాయకత్వం ఈ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టడానికి నిరాకరిస్తుంది. . ఏ పార్టీ కి అయినా దేశవ్యాప్తంగా ఒకే రాజకీయ విధానం వుంటుంది కదా మరి బీజేపీ బీసీ రిజర్వేషన్ల విషయంలో ఏకాభిప్రాయంతో కాకుండా ద్వంద వైఖరి పాటిస్తుంది .. మొత్తంగా ప్రజల ఒత్తిడి మేరకో తమ రాజకీయ అవసరాల కొరకో కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఆమోదం తెలిపి అమలు ప్రయత్నిస్తున్నప్పటికీ నేడు చట్టసభల్లో రక్షణ కల్పించే బాధ్యత మాత్రం ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి దీ బాల్ బిజెపి కోర్టులోనే ఉన్నది. బీజేపీ రాష్ట్ర నాయకులు చెప్పే నంగనాచి కటుర్లను నమ్మకుండా తెలంగాణలోని సామాజిక న్యాయం కోరే శక్తులన్నీ ఇప్పుడు మళ్లీ ఒకే వేదికపైకి వచ్చి ఈ రిజర్వేషన్ల రక్షణ కొరకు పార్లమెంట్లో చట్టం కొరకు కేంద్రం పై పోరాటాన్ని తీవ్రం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. మరో వైపు ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న 42 శాతం రిజర్వేషన్ల చర్చను కేవలం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లకు మాత్రమే పరిమితం చేయకుండా, విద్యా ఉద్యోగ అవకాశాలకు విస్తరిస్తూ చట్టసభల్లో కూడా రిజర్వేషన్లు సాధించే పోరాటంగా మలచాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా

**బీసీల బంద్ జయప్రదానికి అన్ని పార్టీల, సంఘాల నాయకులు జై కొట్టారు. ఈ కార్యక్రమంలో**

తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు రాజుగౌడ్, మురళీకృష్ణ గౌడ్, నాయకులు ఉత్తమ్ చంద్, డా. సంపత్ కుమార్, బీజేపీ నాయకులు యు.రమేష్ కుమార్, పటేల్ విజయ్ కుమార్, సుదర్శన్ గౌడ్, టీజేఎస్ నాయకులు సోమ శేఖర్, మాజీ ఫ్లోర్ లీడర్లు లింగదలి రవికుమార్, సుమిత్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, సీపీఐ, సీపీఎం నాయకులు శ్రీనివాస్, మల్కయ్య, బీసీ సంఘం నాయకులు సయ్యద్ షకూర్, గడ్డం వెంకటేష్, అనిత, సోషల్ మీడియా ఇంచార్జ్ బస్వరాజ్, జుంటుపల్లి వెంకట్, పరమేష్, లక్ష్మణ్ చారి, అబ్బని బసయ్య, పర్యాద రామకృష్ణ, కురుమ సంఘం డివిజన్ గౌరవాధ్యక్షులు న్యాయవాది గోపాల్. పూజారి పాండు, వివిధ పార్టీల, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తబిందువుతో రాసిన మానవతా పాఠం

(సి.హెచ్.ప్రతాప్)

**అక్షర విజేత :** తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జె. బాలూ సేవలు సమాజానికి ప్రేరణగా నిలిచాయి. ఆయన కేవలం జ్ఞానం బోధించే గురువుగానే కాక, ప్రాణం అందించే మహాదాతగా నిలిచారు. 2012లో వ్యక్తిగత స్థాయిలో ప్రారంభించిన రక్తదాన సేవను, 2016 ఫిబ్రవరి 18న యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్గా రూపకల్పన చేసి ఉద్యమరూపంలోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఈ క్లబ్ దేశవ్యాప్తంగా 5,000 మందికి పైగా సభ్యులతో కార్యకలాపాలు కొనసాగిస్తూ, ఇప్పటివరకు 43,000 యూనిట్లకుపైగా రక్తాన్ని సేకరించి వేలాది ప్రాణాలను కాపాడింది. బాలూ నాయకత్వంలోని ఈ ఉద్యమం కేవలం రక్తదానానికి మాత్రమే పరిమితం కాకుండా, ఉచిత శస్త్రచికిత్సలు, సామాజిక సేవా కార్యక్రమాలు, మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ మానవతా విలువలను సమాజంలో నాటుతోంది. ఈ స్ఫూర్తి దేశవ్యాప్తంగా రక్తదాన ఆవశ్యకతపై చర్చించాల్సిన అత్యవసరతను మళ్ళీ గుర్తుచేస్తోంది. భారతదేశంలో ప్రతి రెండు సెకన్లకో వ్యక్తికి రక్తం అవసరం అవుతుందని అంచనా. రోడ్డు ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయంలో రక్తస్రావం, క్యాన్సర్, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి రక్తం అత్యవసరం. అయితే రక్త నిల్వలు సమృద్ధిగా లేకపోవడం వల్ల అనేక ప్రాణాలు విలువైన క్షణాల్లో కోల్పోతున్నాయి. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేము ు ఒక మనిషి దానం చేస్తేనే మరొక మనిషికి జీవం లభిస్తుంది. ఈ సత్యాన్ని అర్థం చేసుకున్న బాలూ వంటి వ్యక్తులు సమాజానికి అసలైన ప్రాణదాతలు. రక్తదాన ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషించాలి. ప్రతి జిల్లాలో ఆధునిక సౌకర్యాలతో రక్త నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం అత్యవసరం. గ్రామీణ ప్రాంతాలకు రక్తం సులభంగా అందుబాటులో ఉండేలా సాంకేతిక ఆధారిత వ్యవస్థను అభివృద్ధి చేయాలి. అంతేకాక, అవగాహన కార్యక్రమాలు, ప్రోత్సాహక పథకాలు ప్రారంభించాలి. బాలూ వంటి వ్యక్తులను జాతీయ స్థాయిలో సత్కరించడం ద్వారా మరింత మంది ముందుకు రావడానికి ప్రేరణ లభిస్తుంది. అదేవిధంగా, కార్పొరేట్ సంస్థలు తమ సామాజిక బాధ్యత లో భాగంగా రక్తదాన శిబిరాలను నిర్వహించాలి. ఈ విధమైన కార్యాచరణ సంస్థల్లో సామాజిక స్పృహను పెంచడమే కాకుండా, సమాజంలో సహకార భావాన్ని విస్తరిస్తుంది. ఒక పౌరుడిగా రక్తదానం చేయడం మన కర్తవ్యం అయితే, రక్తదాతలను ప్రోత్సహించడం ప్రభుత్వ, సంస్థల బాధ్యత. బాలూ చూపించిన మార్గం మనందరికీ స్ఫూర్తి. ఒక్క ఉపాధ్యాయుడు తన సంకల్పంతో ఎంత పెద్ద మార్పు తెచ్చగలడో ఆయన నిరూపించారు. ప్రతి పౌరుడు ఈ స్ఫూర్తిని తమలో జ్వలింపజేసుకుంటే, దేశం రక్తహీనతతో మరణించే పరిస్థితి ఎప్పటికీ రాదు.

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా... !

నాలుగు ట్రాక్టర్ల ఇసుక కు

2 రోజులపాటు పర్మిషన్

లెక్క చేయని అధికార యంత్రాంగ

రోజుకు 5 నుంచి 8 ట్రాక్టర్ల రవాణా

ట్రాక్టర్లను అడ్డుకున్న పాత తాండూరు వాసులు

లబ్ధిదారులకు అందని ఇసుక మరి ఎక్కడికి వెళ్తుంది?

పర్మిషన్ ఆ పేరు మీద డంపింగ్ మరో దగ్గర..




**అక్షర విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పేర్లతో అక్రమ ఇసుక రవాణా చేసే వారికి పెద్ద పండుగ గా మారింది. శుక్రవారం ఒకే రోజు పాత తాండూరు కగ్నా నది నుంచి సుమారు 50 నుంచి 60 ట్రాక్టర్లు ఇసుక రవాణా జరిగింది. ఈ క్రమంలో అక్కడికి వెళ్లిన స్థానికులు, విలేకరులు ఇసుక ట్రాక్టర్ల ఇసుక రవాణా తీరును పరిశీలించగా ప్రతి ఒక్కరూ తమకు ఇందిరమ్మ ఇళ్ల పేరు మీద ఉన్న ఇసుక రవాణా పర్మిషన్లను ఫోన్ లో చూపిస్తున్నారు. ఆ పర్మిషన్ లెటర్ లో 2 ట్రాక్టర్ల ఇసుక రవాణాకు ,4 టాక్టర్లకు ఇసుక రవాణా కు 2 రోజులపాటు నది నుంచి ఇసుకను తరలించేందుకు ట్రాక్టర్ నంబర్, ట్రాలీ నెంబర్ ను పొందుపరిచి జారీ చేశారు. అయితే ఇందిరమ్మ ఇళ్లు మొత్తం గ్రామ పరిధిలో కొనసాగుతుంటే ఇసుక ట్రాక్టర్ల లో ఉన్న ఇసుక మాత్రం తాండూరు పట్టణంలో కొనసాగుతున్న పలు నిర్మాణాల ముందు ,డంపింగ్ యార్డ్ లలో ఇసుక నిల్వలు కనిపిస్తున్నాయి. ఇలా రోజుకు రెండు ట్రాక్టర్ల కాకుండా అక్రమంగా రెండు రోజులలో సుమారు 5 నుంచి 10 ట్రాక్టర్లను ఒక్కొక్క వ్యక్తి అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ విషయం పై ప్రభుత్వ యంత్రాంగ అధికారులు కూడా దృష్టి పెట్టడం లేదు, దీంతో ఇసుక అక్రమార్కుల కు ఇచ్చుకో- పుచ్చుకో- దంచుకో అన్నట్లుగా వ్యవహారం నడుస్తున్నట్లుగా తెలుస్తుంది. మరి ఇంత ఇసుకగా నది నుంచి బయటికి వస్తే ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అయ్యాయో ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు లెక్కలు చెప్పాలని పలువురు విమర్శిస్తున్నారు.

## బాలల సంక్షేమం అందరి బాధ్యత

బాల్య వివాహాలపై అవగాహన పెంచాలి

ఎంపీడీవో భవాని



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** బాలల సంక్షేమం అందరి బాధ్యతని, బాల్యవివాహాలపై ఆడపిల్లల తల్లిదండ్రులకు, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించాలని గోపాల్ పేట్ ఎంపీడీవో భవాని కోరారు. గురువారం గోపాల్ పేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు బాల్య వివాహాలపై అవగాహన సమావేశాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమానికి ఆర్డిఎస్ సోషల్ మొబిలైజర్ దివ్యభారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో ఎక్కడ బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాలలోపు ఉన్న మగవారికి వివాహం జరిపితే రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని చెప్పారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే సంబంధిత అధికారుల సహాయంతో వివాహాలను నిలుపుదల చేయాలని కోరారు. మండల,జిల్లా బాలల రక్షణ కమిటీలతో సమన్వయం చేసుకొని బాలలపై ఎలాంటి ఉల్లంఘన జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100 కు సమాచారం అందించాలని చెప్పారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల వ్యతిరేక పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ దివ్యభారతి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రవి కుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న, ఆర్. ఐ. లక్ష్మి, మెడికల్ ఆఫీసర్ చాంద్ పాషా, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బాలరాజ్, మౌనిక, దివ్య, ఏఈఓలు నాగరాజు, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 18న జరిగే బీసీ బంద్‌కు మద్దతు తెలిపిన వివిధ వర్తక, వ్యాపార వేత్తలు మరియు విద్యాసంస్థలు









**అక్షర విజేత, తాండూరు :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 18వ తేదీ శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబోయే బీసీ బంద్ కార్యక్రమానికి మద్దతుగా తాండూర్ పట్టణంలోని పలు సంఘాలు, సంస్థలు, నాయకులు మద్దతు ప్రకటించారు. బీసీ జేఏసీ నాయకులు కందుకూరి రాజ్ కుమార్ మరియు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, తాండూర్ పట్టణంలోని టిఎస్ఆర్టిసి. ఎండి సురేష్ , ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్, ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యం , క్లాత్ మర్చంట్ , రెడీమేడ్ మర్చంట్, అసోసియేషన్, గ్రేయిన్ సీడ్స్ అసోసియేషన్, థియేటర్ యాజమాన్యం ప్రతినిధులను కలసి బంద్‌కు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా వారు బంద్‌కు పూర్తి మద్దతు తెలియజేస్తూ, సామాజిక న్యాయం కోసం బీసీల పోరాటంలో భాగస్వాము అవుతాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్ మాజీ కౌన్సిలర్ సాంబూరి సోంశంకర్, బీసీ సంఘం సీనియర్ నాయకులు సయ్యద్ సుకూర్, విద్యావంతుల వేదిక నాయకులు పర్యాద రామకృష్ణ, బీసీ సంఘం నాయకులు లక్ష్మణ చారి, శివకుమార్, పరమేష్, విజయలక్ష్మి, నర్సమ్మ, మంజుల, వివేక్, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** వరి కోతలు ప్రారంభమైతున్నందున ప్రభుత్వం అన్ని గ్రామాలలో ంయుద్ధ ప్రాతిపాదికన ఐకెపి కేంద్రాలను ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో వరి కోతలు ప్రారంభమై 15 రోజులు అవుతున్న ప్రభుత్వం ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాలలో ఐకెపి ప్రారంభించాలన్నారు. కాంటాలు వేసిన వరి ధాన్యాన్ని వెంటనే లిఫ్ట్ చేసి రైతాంగం ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఐకెపిలో కొనుగోలు చేసిన వరి ధాన్యానికి వెంటనే బిల్లులు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ వాటాదనం కల్పించి చిన్న, సన్న కారు రైతులకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతుందన్నారు. ధనిక రైతులకు ఉపయోగపడే విధంగా నూతన సహకార రంగాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కో లిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కందాల శంకర్ రెడ్డి, కొప్పుల రజిత, దుగ్గి బ్రహ్మం, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, షేక్ సైదా, వై వీరాంజనేయులు, పల్లా సుదర్శన్, యానాల సోమయ్య, కుసు సైదులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పోసి వ్యక్తి దారుణ హత్య

గాంధారి మండలం చద్మల్ వెళ్ళు రహదారి పై గుర్తు తెలియని మగ వ్యక్తి హత్య



**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి మండల కేంద్రం నుండి చద్మల్ కు వెళ్లే దారి శివారు లో రహదారి పక్కన గల గుంతలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తిని, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు చంపి మీద పెట్రోల్ పోసి అంటు పెట్టినట్లు కనపడుతూ, శవం పాక్షికంగా కాలిపోయినట్లుగా కనబడుతున్నది. అట్టి వ్యక్తి వయస్సు అందాజ 30 సంవత్సరాలు ఉండియుండి, ఎత్తు: 5 అడుగుల 6 అంగుళాలు, రంగు: నలుపు రంగు, శరీరం పైన నీలిరంగు జీన్స్ ప్యాంటు, తెల్లని బనీయన్ మరియు నలుపు రంగు గీతలు గల తెల్లని చొక్కా కలిగి ఉన్నారు. శవాన్ని ఎవరైనా గుర్తుపట్టిన, ఎవరైనా మిస్ అయినట్లయితే ఈ కింది నెంబర్లకు ఫోన్ చేయగలరు.

ఎస్ఐ గాంధారి 8712686165

సిఐ సదాశివ నగర్ 8712686163

PS గాంధారి 8712666228 కి తెలపగలరు.

## గూడూరు గురుపీఠంలో ప్రత్యేక పూజలు!

అన్నదానం నిర్వహించిన గురు పీఠం ట్రస్ట్ సభ్యులు.!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజి ల్లుతున్న గూడూరు శ్రీగురుపీఠంలో గురువారం సందర్భంగా షిరిడి సాయిబాబా అభిషేకం, విష్ణు సహస్రనామంతో అభిషేకం, అష్టోత్తర అర్చనలను శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి, ఆశిష్ తివారి ఆధ్వ ర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతోపూజా కార్య క్రమాలు నిర్వహించారు. షోడోపచారపూజా ప్రారంభంలో ట్రస్ట్ మెంబర్లతో సహా దాతల పేర్లపైన గోత్ర నామాలతో సంకల్పం చేసి, పూజలునిర్వహించారు. శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లపైన తమ తమ గోత్రనామాలను సంక ల్పం చేసి షోడోపచార పూజలు ఆచరించి, కన్నుల పండగగా హారతి సమర్పించారు. ఈసందర్భంగా గురువారం శ్రీ గురు పీఠంలో పాల్గొన్న భక్తులకు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షు లు జిన్నారం పెద్ద గోని జి. శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు . ఈ కార్యక్రమంలో గురు పీఠం ట్రస్ట్ సభ్యులు రాజ్యం బిక్షపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మండలంలోని వివిధ పత్రికా విలేకరులు గురి పీఠం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించుకోవాలి



**అక్షర విజేత ఘట్కేసర్ :** మెరుగైన సమాజా నిర్మానానికి ప్రతి ఒక్కరూ శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నాయని స్ఫూర్తి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోల యాదయ్య, అన్నారు, ఘట్కేసర్ మున్సిపల్ కొండాపూర్ లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న శాస్త్రీయ ఆలోచనలతో సామాజిక మార్పు కోసం మన కార్యక్రమాల పట్ల ఇంటరాక్టివ్ కార్యక్రమం గురువారం జరిగింది ఈ సందర్భంగా యాదయ్య, మాట్లాడుతూ ప్రజలు తమ స్వార్థంతో సామాజిక బాధ్యతను విమర్శిస్తున్నారని, నేడు యువతలో శాస్త్రి ఆలోచన విధానం కొరవడిందని తెలిపారు ,

## ఇష్ట రాజ్యంగా ఎర్ర మట్టి తవ్వకాలు

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్ డిమాండ్



**అక్షర విజేత, తాండూరు :** తాండూరు నియోజకవర్గం లో ఉన్న ఖనిజ సంపదను అక్రమంగా దోచుకెళ్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. తాండూరు మండలం అంతారం గ్రామ శివారులో గల దళితుల అసైన్మెంట్ భూమి నందు ఎర్ర మట్టి అక్రమ తవ్వకాల లను పరిశీలించినట్లుగా తెలిపారు. ఈ మేరకు సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ అసైన్మెంట్ భూములో విచ్చలవిడిగా ఎర్రమట్టిని తోడేశారు ఈ విషయాన్ని నేరుగా జిల్లా కలెక్టర్ జైన్ కు ఫోన్ ద్వారా అక్రమంగా తోడేస్తున్న ఎర్రమట్టి తవ్వకాలకు పై మాట్లాడి వివరించినట్లుగా తెలిపారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములలో పై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి దీనికి సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులు రాజకీయ పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com